# అక్రమంగా గుట్కాను తరలిస్తున్న వాహనం పట్టివేత

**పరిగి ఆగస్టు 22 ప్రభాతవార్త**

వికారాబాద్ జిల్లా , పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆగస్టు 20వ తేదీన రాత్రి 11 గంటల సమయంలో వాహనాల తనిఖీ చేస్తుండగా అక్రమంగా నిషేధిత గుట్కాను తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు గుర్తించినట్లు ఎస్సై మోహన్ కృష్ణ తెలిపారు. పరిగి టెలిఫోన్ ఎక్స్ఛేంజి చౌరస్తా లో వాహనాల తనికిలు చేస్తుండగా హైద్రాబాద్ వైపు నుండి కోడంగల్ వైపుకు వెల్లుతున్న డీసీఎం కంటైనర్ (కెఎ01ఎకె7092) ను ఆపి తనిఖీ చేస్తుండగా, అందులో ప్రభుత్వ నిషేదిత పాన్ మసాలా, జర్దా( గుట్కా) లు లభ్యమయ్యాయని, డ్రైవర్ పరారీలో ఉన్నట్టు ఉన్నట్టు ఎస్సై తెలిపారు.. మొత్తం 48 గోనె సంచులు ఉన్నాయని, వాటి విలువ 12 లక్షలుగా ఉండొచ్చని, అట్టి వాహనాన్ని,సంచులను స్వాదీనం చేసుకొని, కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని పరిగి ఎస్సై మోహన్ కృష్ణ తెలిపారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డికి భారత నౌకాదళం ప్రశంసా

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 22, ప్రభాతవార్త :**



జిల్లా ఎస్పీ నారాయణరెడ్డికి ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న భారత నౌకాదళ ఉప అధిపతి తరుణ్‌సోబ్తి

జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి చేసిన విశేష సేవలకు గాను భారత నౌకాదళం నుండి ప్రశంసా పత్రం లభించింది. భారత నౌకాదళ ఉప అధిపతి, వైస్ అడ్మిరల్ తరుణ్ సోబ్తి ఈ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి విధినిర్వహణలో చూపించిన అంకిత భావం, నిబద్ధత, వృత్తి నైపుణ్యానికి ఈ ప్రశంస లభించినట్లు పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. ఈ గౌరవం పొందడం పట్ల ఎస్పీ నారాయణ రెడ్డి, ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ పాల్గొన్నారు.




## -ఏం కొనేటట్టు లేదు.. ఏం తినేటట్టు లేదు -కూర గాయల ధరలు పైపైకి -పెరిగిన ధరలతో సామాన్యులపై భారం

**కొడంగల్, అగష్టు 22ప్రభాతవార్త**

ఏం కొనేటట్టు లేదు..ఏం తినేటట్టు లేదు..అంటూ కూరగాయల ధరలు ఒక్కసారిగా పెరిగిపోవడంతో సామన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మార్కెట్‌లో ఏ కూరగాయ రేటు చూసినా కిలో రూ.50కి తక్కువ లేదు.టమాట ధర రూ.55,మిర్చి రూ.60,క్యాప్సికం,చిక్కుడు రూ.70 ఇలా కూరగాయల రేట్లు చూస్తేనే సామన్యుడు వణికిపోతున్నాడు.శ్రావణ మాసంలో ఉపవాసాలు ఇతర శుభకార్యాలు ఎక్కువగా జరుగుతున్న వేళ డిమాండ్ మేరకు కొంచెం రెట్లు పెరగడం సాధారణంగా ప్రతి సంవత్సరం చూస్తున్నదే.అసలే కూరగాయల సాగు విస్తీర్ణం తగ్గడం ఇంకా ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు దెబ్బతిని దిగుబడి తగ్గడం కూడా కారణంగా చెబుతున్నారు.అసలే వ్యాపారాలు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మద్యతరగతిపై పెరిగిన కూరగాయల ధరలతో మరింత ఆర్థిక భారం పడుతుందని ఆందోళన చెందుతున్నారు.కూరగాయల ధరలు ఒక్కసారిగా పెరిగి పోయాయి.మండుతున్న కూరగాయల ధరలు సామాన్య మద్యతరగతి ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుంది.అసలే పనులు లేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో నిత్యావసర సరుకులైన కూరగాయల రేట్లు ఒక్కసారిగా పెరిగిపోవడంతో సామన్యుడికి కష్టాలు పెరిగాయి.ఇటీవల కురిసిన వర్షాలకు కొంతమేరకు పంటలు నష్ట వాటిల్లింది.గతంతో పోల్చుకుంటే పంట విస్తీర్ణం తగ్గడం వర్షాలకు పంటలు నష్టపోవడం దీంతో మరోసారి కూరగాయల ధరలు కొండెక్కాయి.అందుబాటులో ఉండే దాదాపు అన్ని రకాల కూరగాయల ధరలు సెంచరీకి చేరువయ్యాయని చెప్పుకోవాలి.రెండు రోజుల వ్యవధిలోనే కూరగాయలు కిలోపై పది నుంచి ఇరువై రూపాయలు పెరిగాయని ముందుముందు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని వ్యాపారులు చెబుతున్నారు.రూ.500 కొనుగోలు చేస్తే కనీసం రెండు మూడు రోజులకు సరిపోయే కూరగాయలు రావటం లేదంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జిల్లాలో కూరగాయల విస్తీర్ణం వేల ఎకరాల్లో కూరగాయలు పండిస్తుండగా అందులో ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయి.ఎన్ని ఎకరాలు పంటల నష్టం జరిగింది అని అంచనా లెక్కలు లేనప్పటికి నష్టం మాత్రం పెద్ద ఎత్తున జరిగింది.గత సంవత్సరంతో పోల్చుకుంటే విస్తీర్ణం తగ్గడం మరోవైపు పంట నష్టం జరుగడంతోపొరుగు రాష్ట్రాల నుంచి కూరగాయలు దిగుమతి చేసుకొని విక్రయిస్తుండడంతో కూడ ధరలు పెరగడానికి కారణం అవుతున్నాయి.అమాంతం పెరిగిన కూరగాయల ధరలు గత పది పదిహేను రోజుల వ్యవధిలో కూరగాయలధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి.ముందుతో పోల్చుకుంటే కిలో పది రూపాయల మేరకు పెరిగినట్లు తెలుస్తుంది.ప్రస్తుతం టమాట రూ.60 ఉండగా,పచ్చిమిర్చి రూ.50,క్యాప్సికం 80,చిక్కుడు రూ.80లకు చేరింది. మార్కెట్‌లో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి.టమాట కిలో రూ.60, పచ్చిమిర్చి రూ.50 బీరకాయలు రూ.60,చిక్కుడు రూ.90,కాకరకాయ రూ.80,కాలిఫ్లవర్ రూ.50,వంకాయ రూ.40,బెండకాయ రూ.60, సొరకాయ రూ.40,దోసకాయ రూ.30,క్యారెట్ రూ.60,బీట్‌రూట్ రూ.60,కీరా రూ.40లుగా ఉన్నాయి.రోజురోజుకు క్రమంగా ధరలు పెరుగుతుండడంతో సామాన్య,మద్యతరగతి ప్రజలు ఆర్థికంగా భారం పడుతుంది.గత పదిరోజుల క్రితం కిలో టమాట రూ.20 ఉండగా ప్రస్తుతం రూ.60కి చేరుకుంది.పచ్చిమిర్చి కిలో రూ.40 ఉండగా ప్రస్తుతం 50కు చేరుకుంది.అలాగే ఇంచుమించు అన్ని కూరగాయల ధరల పరిస్థితి ఇలాగే ఉంది.

### కూరగాయల ధరలు పెరుగడం సామాన్య మద్య తరగతి ప్రజలకు ఆర్థిక భారం : గృహిణి

గత కొన్ని రోజులనుండి కూరగాయల ధరలలో చాలా మార్పు వచ్చింది.ఇరవైరూపాయలు ఉన్న టమాట 60వైకి చేరుకుంది.ముప్పై రూపాయలు ఉన్న పచ్చిమిచ్చి నాలభై రూపాయలు దాటింది.నిత్యం తప్పనిసరిగా అవసరం అయ్యే కూరగాయల ధరలు రోజురోజుకు పెరుగుతుండడంతో పేద మత్యతరగతి ప్రజలపై భారం పడుతుంది.

## కుందనా కంపెనీని మూసివేయాలి

**న-కంపెనీ ముందు చందనవెల్లి గ్రామస్తుల ఆందోళన**



షాబాద్ పోలీస్ ఇన్స్పెక్టర్ కాంత రెడ్డికి ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు, నాయకులు

**షాబాద్, ఆగష్టు 22, ప్రభాతవార్త:** చందన వెల్లి గ్రామ సమీపంలో నెలకొల్పిన కుందనా కంపెనీ నుండి వెలువడుతున్న రసాయనాల ద్వారా నీరు, గాలి కాలుష్యమై మనుషుల పశువుల, ప్రాణాలను తీస్తోందని గ్రామస్తుల ఆరోపించా రు. వెంటనే కంపెనీని మూసి వేసి తమను కాపాడాలని శుక్రవారం కుందనా కంపెనీ ముందు గ్రామస్తులు బయటయించి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విచక్షణారహితంగా కంపెనీ నుండి రసాయనాలు వెలువడి గ్రామ సమీపంలోని చెరువు పూర్తిగా కలుషితమైందన్నారు. నీటిని తాగిన పశువులు మృతి చెందాయని, చెరువులోని చేపలు చనిపోతున్నాయని అన్నారు. కంపెనీ నుండి వెలువడుతున్న పొగ ద్వారా పూర్తిగా గాలి కలుషిత మైపోయిందన్నారు. పిల్లలు, వృద్దులు శ్వాస కోశ వ్యాధులు, వాంతులు విరోచనాలతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. వీరిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని షాబాద్ పోలీస్ ఇన్స్పెక్టర్ కాంతరెడ్డికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పొల్యూషన్ బోర్డ్ అధికారులు వెంటనే కంపెనీని సందర్శించి యా జమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. కంపెనీ ఇక్కడి నుండి తీసివేసే వరకు ఆందోళన చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చేవెళ్ల స్వామి, ప్రభాకర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.ప్రజల ప్రాణాలు హరిస్తున్న కుందనా కంపెనీని మూసివేయాలి సిఐటియు చందనవెల్లి క్లస్టర్ కన్వీనర్ అల్లి దేవేందర్‌నీరు గాలి కలుషితం చేస్తూ ప్రజల ప్రాణాలను తీస్తున్న కుందన కంపెనీని వెంటనే మూసివేయాలని సిఐటియు చందనవెల్లి క్లస్టర్ కన్వీనర్ అల్లి దేవేందర్ డిమాండ్ చేశారు. కంపెనీ ముందు ఆందోళన చేస్తున్న గ్రామస్తులకు ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పారిశ్రామిక ప్రాంతంలో నడుస్తున్న కుందన కంపెనీ నుంచి రసాయనాలతో కూడిన కాలుష్యం వల్ల నీరు విషపూరి తంగా మారిపోయి తాగిన పశువులు చనిపోతున్నాయని అన్నారు. రసాయ నాల నీరు వల్ల సాగుచేసిన పంటల సైతం దెబ్బతింటున్నాయని తెలిపారు. గాలి కలుషితం వల్ల గ్రామస్తులు రోగాల బారిన పడుతున్నారన్నారు. కంపెనీ రసాయనాల వల్ల చెరువు నీరు కలుషితమై పశువుల మృతికి కారణమైన కుందన పరిశ్రమ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డి మాండ్ చేశారు. సంబంధిత అధికారులు కంపెనీని పరిశీలించి వెంటనే సీజ్ చేయాలని అన్నారు. లేనిపక్షంలో కంపెనీ ముందు ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల ఉపాధ్యక్షులు సిహెచ్ భీమయ్య, అరుణ్ కుమార్, గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువకులు, పాల్గొన్నారు.

## గణేశ్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

**-జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి.

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు 22 ప్రభాతవార్త :**

గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలో సమావేశ మందిరంలో గణేష్ చతుర్థి ఉత్సవాల ఏర్పాట్లపై డీసీపీలు, ఆర్డీవోలు, మున్సిపల్ కమీషనర్లు, పోలీస్ అధికారులు, గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, సంబందిత అదికారులతో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ నెల 27న వినాయ చవితి ఉత్సవాలు ప్రారంభమై, సెప్టెంబర్ 6న నిమజ్జనం చేయనున్నందున వినాయక మండపాల ఏర్పాటు చేసే భక్తులు, నిర్వాహకులు భక్తి శ్రద్దలతో సురక్షిత వాతావరణంలో పండు జరుపుకోవాలని కోరారు. ప్రభుత్వం నిర్ధేశించిన మార్గదర్శకాలను అనుసరించి మండపాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. జిల్లాలో గణేష్ నిమజ్జనం నిర్వహించేందుకు 44 చెరువులను గుర్తించినట్లు తెలిపారు. గణేష్ శోభాయాత్ర నిర్వహించే దారిలో గుంతలు పడిన రహదారులు, ప్యాచ్ వర్క్ రిపేర్ పనులు,గణేష్ నిమజ్జనం నిర్వహించే ప్రదేశాల వద్ద క్రేయిన్లు , బారికేడింగ్, వేదిక ఏర్పాట్లు, మున్సిపల్ ఆర్అండ్‌బి శాఖ అధికారులు కలిసి చేపట్టాలని, అధికారులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని, సమన్వయంతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుత్ సరఫరా కొనసాగించాలని, సమస్యలు ఎక్కువగా ఉన్నచోట భారీ బందోబస్తు కల్పించాలని, సీసీ కెమెరాలు ఏర్పాట్లు చేయాలని, భారీ కేడింగ్, బందోబస్తు, మెడికల్, సానిటేష్ , కంట్రోలింగ్ రూం తదితరర ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. నంబరింగ్ ఇచ్చిన మండలపాల దగ్గర పరిశుభ్రత పాటించాలని, మండపాల దగ్గర ప్రేత్యక సిబ్బందిని ఏర్పాటు చేయాలని, ఫాగింగ్, సానిటేషన్ పై ప్రత్యేక గుర్తింపు సారించాలని విద్యుత్ కు సంబందించి పోల్స్ అవసమున్నచోట ఏర్పాటు చూసుకోవాలని, లోహ్యాంగింగ్‌వైర్స్ నిసరి చేయాలన్నారు. విగ్రహాల ఊరేగింపు సమయాల్లో సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. మున్సిపల్, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, మహేశ్వరం డీసీపీ సునితారెడ్డి, ఎల్బినగర్ డిసిపి ప్రవీణ్ కుమార్, శంషాబాద్ డీసీపీ కె. రామ్ కుమార్, మాదాపూర్ అడిషనల్ డీసీపీ సాయి రామ్, ఈర్డీవోలు అనంతరెడ్డి, చంద్రకళ, సరిత, జగదీశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, పోలీసు అదికారులు, ఆర్ఆండ్‌బి అదికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారిపై ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు

**-ప్రభాతవార్త కథనానికి స్పందన**

**నందిగామ ఆగస్టు 22 ప్రభాతవార్త**



రహదారిపై ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగిస్తున్న పారిశుధ్య సిబ్బంది.

నందిగామ మండల కేంద్రం పాత జాతీయ రహదారిపై పారబోసిన ప్లాస్టిక్ వ్యర్థాలను పంచాయతి కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి స్పందించారు. ఈనెల 19వ తేదీన రహదారిపై.. "ప్లాస్టిక్ వ్యర్థాల పారబోత" అనే శీర్షికతో ప్రభాతవార్తలో స్పందించిన గ్రామపంచాయతీ అధికారీ రహదారిపై పారబోసిన ప్లాస్టిక్ వ్యర్థాలను పారిశుద్ధ సిబ్బంది చేత తొలగించి ట్రాక్టర్ ద్వార తరలించి రహదారీని క్లీన్ చేశారు.

## జిల్లాలో అక్షరాస్యతను పెంచేలా కృషి చేయాలి

**-మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా**




మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా, పాల్గొన్న సంబంధిత అధికారుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 22, ప్రభాతవార్త**

జిల్లాలో అక్షరాస్యతను పెంచేలా మహిళలు బాధ్యతగా తీసుకుని కృషి చేయాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా సూచించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో నవభారత్ సాక్షరతా కార్యక్రమంలో భాగంగ నిరక్షరాస్యులను ఉల్లాస్ ఆప్‌నందు నమోదు చేయటానికి జిహెచ్ఎంసి కూకట్‌పల్లి, మూసాపేట్, కుత్బుల్లాపూర్, గాజులరామారం 4జిహెచ్ఎంసి పరిధిలోని ఎస్ఎల్ఎఫ్, టిఎల్ఎఫ్ ప్రసిడెంట్స్‌కు, ఆర్పిలు 350మందికి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా మాట్లాడుతూ నిరక్షరాస్యులుగా ఉన్న వారు చదువుకు వయస్సు అడ్డుకాదని, ఒకరి చేతిలో మోసపోవటం, ఒకరిపై ఆదారపడకుండా ఉండటానికి స్వయం సహాయక సంఘాల మహిళలు, తోటి మహిళలతో పాటు పరిసరాలలో ఉన్న మహిళలను చదివించి జిల్లా అక్షరాస్యతను పెంచాలని జిల్లా అగ్రగామిగా ఉండేలా నిలుపాలని సూచించారు. అందరు చదువుకుంటేనే సమాజంలో అన్ని రంగాలలో రాణిస్తారని ఆమె అన్నారు. అయితే ఇక జిల్లాలో ఉల్లాస్ ఆప్ నందు నమోదు 47,867మంది టార్గెట్‌కు 21,263మాత్రమే అయి రాష్ట్రంలో చివరలో 33వ స్థానంలో ఉన్నట్లు డివిఓ వివరించారు. 10మంది అభ్యాసకులకు ఒక వలంటీర్‌ను ఏర్పాటు చేయటం జరుగుతుందని పిఓకె వివరించారు. ప్రధానంగ ఎస్‌హెచ్‌జి గ్రూపుల మహిళలు అక్షరాస్యతకు పాటు పడాలని ఈ శిక్షణ కార్యక్రమంలో సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ సాంబశివరావు, డిఇఓ విజయకుమారి, ఉల్లాస్ పిఓ కె అనిత, పిఓలు, డిఆర్‌పిలు ,ఎంఆర్‌పిలు, పలువురు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి



సైబర్ నేరాల అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఐ ఆంజనేయులు

**కీసర,ఆగస్టు22,ప్రభాతవార్త:** సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలని కీసర సిఐ ఆంజనేయులు అన్నారు.గురువారం బోగారం గ్రామంలో గల ఎం.జే.పి.టి.బి.సి.డబ్ల్యూ.ఆర్.ఇ.ఐ.ఎస్ బాలుర వసతి గృహంలో మత్తు పదార్థాల నిరోదక చర్యలు,సైబర్ నేరాలపై సుమారు రెండు వందల మంది విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ ఆంజనేయులు మాట్లాడుతూ కష్టపడి చదివి ఎంతోమందితో పోటీపడి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని అలాంటి విద్యార్థులు ఈ మద్య కాలంలో మత్తు పదార్థాల బారిన పడటం చాలా భాదాకరమన్నారు.యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ జీవితాన్ని త్వరగా ముగించవద్దన్నారు.చెడు వ్యసనాలకు,చెడు మార్గాలు చూపే స్నేహితులను వెంటనే వదిలేయాలన్నారు.ఒకసారి మత్తు బారిన పడిన వారు బయటపడటం అంత తేలికైన పనికాదన్నారు.ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల తీరు తెన్నులు,వాటి నివారణ చర్యలు,జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేష్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల కాలనీ కనీస సమస్యల పరిష్కారానికి చర్యలు

**-మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 22, ప్రభాతవార్త**



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల కాలనీ సమస్యల పరిష్కారానికి అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ మనుచౌదరి,పాల్గొన్న అదనపు కలెక్టర్ రాధికగుప్తా, అధికారులు

అహ్మద్‌గూడ డబుల్‌బెడ్‌రూమ్స్ ఇండ్ల కాలనీల కనీస సమస్యలను సంబంధిత అధికారులు ముందుగా పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆదేశించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాలోని కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపాల్టీ పరిధిలోని అహ్మద్‌గూడలో ఉన్న డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల కాలనీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ రాధికగుప్తాతో కలిసి సమీక్షించారు. అయితే గురువారం అహ్మద్‌గూడలోని డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను సందర్శించిన కలెక్టర్ మనుచౌదరి ప్రజల సమస్యల తెలుసుకున్న సంగతి తెలిసిందే. దీనిపై జిల్లా కలెక్టరేట్‌లో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగ కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల కాలనీలో సమస్యలను ప్రాధాన్యత క్రమంలో అత్యవసరమైన సమ్యలను ముందుగా పరిష్కరించాలని ఆదేశించారు. డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లలో నివసిస్తున్న ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, స్థానికులు కోరిన విధంగా అక్కడ ప్రైమరీ స్కూల్‌ను ఏర్పాటు చేయాలని అందుకు జీరో ఎన్‌రోల్‌మెంట్ పాఠశాలను ఏర్పాటు చేయటానికి అవసరమైన ప్రతిపాదనలు పంపాలని జిల్లా విద్యాశాఖ అధికారికి సూచించారు. అదే విధంగా ఆ సముదాయంలో బస్తీ దావాఖానా ఏర్పాటుకు అవసరమైన గదులు అందుబాటులో ఉన్నాయని, తక్కువ ఓపి ఎన్‌రోల్‌మెంట్ ఉన్న బస్తీ దావాఖానాలోని సిబ్బందిని ప్రత్యామ్నాయంగా ఇక్కడ ఏర్పాటు చేయాలని, అవసరమైన ప్రతిపాదనలు మంజూరు కోసం నివేధికలు పంపాలని డిఎంఅండ్‌హెచ్‌ఓకు సూచించారు. వాటితో పాటు అంగన్‌వాడి సెంటర్ కూడ కావాలని స్థానికులు కోరటం జరిగిందని, శిథిలావస్థలో ఉన్న, తక్కువ మంది పిల్లలు ఉన్న సెంటర్‌ను ఇక్కడికి మార్చటానికి చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారికి కలెక్టర్ సూచించారు. సుమారు 24బ్లాకులు ఉన్న 2బిహెచ్‌కె ఈ కాలనీలో రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసిషియేషన్‌ను ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించి అధ్యక్ష,సభ్యులను ఎన్నుకుని వారి ద్వారా చిన్న చిన్న సమస్యలను ఎప్పటికపుడు తీర్చుకునే విధంగా సామాజిక బాధ్యతగా వ్యవరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అసోసిషియేషన్‌కు ఒక బ్యాంకు అకౌంట్ ఓపెన్ చేయించాలని కోఆపరేటీవ్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఈ కాలనీకి సమీపంలో ఒక రేషన్‌షాపు ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లయి అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఈ కాలనీని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని జిహెచ్ఎంసి హౌజింగ్ ఈఈని కలెక్టర్ ఆదేశించారు. డ్రైనేజీ, వర్షం నీరు నిల్వ ఉండకుండ పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని, అన్ని బ్లాకులకు రూఫ్ డ్యామేజీని చిప్పింగ్ చేయించాలని, ట్యాంకు వాటర్ లీకేజీ లేకుండ చూడాలని, ప్రహరీగోడ నిర్మాణం, ఆటస్థలం వద్ద ఉన్న సంపుకు ఫిన్షింగ్, పిల్లలకు ఆటవస్తువుల ఏర్పాటు, లిఫ్ట్ సమస్యలను పరిష్కరించాలని అవసరమైన ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్‌ఫార్మర్స్ ఇళ్లకు దగ్గరగా ఉన్నాయని ప్రమాదాలు జరగకుండ కేసింగ్ లేక ఫిన్షింగ్ ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. గృహజ్యోతి పథకం అమలు కావటం లేదని అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు మలుపుల వద్ద ఫ్లాష్ లైట్స్, స్పీడ్ బ్రేకర్స్, భద్రత కోసం సిసి టివిల ఏర్పాటు చేయాలని ఆర్‌అండ్‌బి అధికారులను ఆయన ఆదేశించారు. పారిశుద్య కార్మికులు చెత్తను సేకరించేలా, వీధి దీపాలు ఏర్పాటు చేసేలా స్థానిక కమిషనర్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి అవకాశాలు, వ్యాపారాలకు రుణాలు అందించటానికి చర్యలు తీసుకోవాలని ఎల్‌డిఎంకు సూచించారు. పైన పేర్కొన్న సంబంధిత శాఖల అధికారులు జాప్యం లేకుండ పరిష్కరించాలని కలెక్టర్ మనుచౌదరి ఆదేశించారు. ఈ సమావేశంలో డిఇఓ విజయకుమారి, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఉమాగౌరి, డిఎస్ఓ శ్రీనివాస్‌రెడ్డి, డిడబ్ల్యుఓ శారద, జిల్లా హౌజింగ్ అధికారి రమణమూర్తి,జిహెచ్ఎంసి ఈఈ, ఆర్‌అండ్‌బి అధికారి, డిసిఓ, దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బురాన్‌పల్లిని దత్తత తీసుకుని అభివృద్ధి పరుస్తా : స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, ఆగష్టు 22, ప్రభాతవార్త :**



బీటీ రోడ్డును ప్రారంభిస్తున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

బురాన్ పల్లి గ్రామాన్ని దత్తత తీసుకొని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ మండలంలోని బురాన్‌పల్లి లో పల్లెల్లో ప నుల జాతరలో భాగంగావివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. రూ.20 లక్షల వ్యయంతో చేపట్టే బురాన్‌పల్లి గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన,పిడబ్ల్యుడి రోడ్డు నుండి బురాన్‌పల్లి వరకు రూ.63 లక్షలతో చేపట్టిన నూతన బిటి రోడ్డుకు, బురాన్ పల్లి నుండి ధన్నారం వరకు రూ.63 లక్షలతో నూతనంగా చేపట్టిన బిటి రోడ్డులకు సభాపతి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల ు నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తుందన్నారు. ఇంకా ప్రజలకు ఇచ్చిన హామీలు అయిన మహాలక్ష్మి పథకం కింద ఇంటి యజమానికి రూ.2500 ఆర్థిక సహాయం, కళ్యాణ లక్ష్మికి ఇవ్వాల్సిన తులం బంగారం త్వరలోనే చెల్లించ నున్నట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వం 6 లక్షల కోట్ల అప్పు చేసిందని, వీటికి ప్రతి నెల 6,500 కోట్ల వడ్డీ చెల్లిస్తూనే ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం ఇంటికి ఒక ఉద్యోగం, పేద కుటుంబాలకు రేషన్ కార్డులు, ఉండడానికి ఇల్లు ఇవ్వలేక పోయిందని, ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇండ్లు, రేషన్ కార్డులతో పాటు చౌకధర దుకాణాల ద్వారా ద్వారా సన్న బి య్యాన్ని సరఫరా చేయడంతో పాటుగా పెన్షన్ల ు కూడా అందించడం జరుగు తుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం రద్దు చేసిన అసైన్మెంట్ కమిటీని పునరుద్ధరించి భూములు లేని పేదలకు భూములు ఇచ్చే దిశగా చర్యలు తీసుకో నున్నట్లు స్పీకర్ తెలిపారు. పంట పొలాలకు వెళ్లే దారులకు రోడ్లు వేసేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారికి స్పీకర్ సూచించారు. గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని తహసి ల్దార్ కు స్పీకర్ సూచించారు. మహిళల ు కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళా సంఘాల ు ప్రోత్సహించడం జరుగుతుందని అదేవిధంగా డ్వాక్రా సంఘాలకు మిత్తి లేని రుణాల ు ఒక్కో సంఘానికి 10 లక్షల రూపాయల చొప్పున అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి సంక్షేమ పథకం మహిళల పేరున ఉండాలని ఉద్దేశంతో ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో డీఆర్‌డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ లక్ష్మినారాయణ, ఎంపిడిఓ వినయ్‌కుమార్, పంచా యత్ రాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, ఆర్టిఎ సభ్యులు జాఫ ర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు సామాజిక తనిఖీ సమావేశం

**జిల్లేడు చౌదరిగూడెం, అగస్టు, 22, (ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో శనివారం సమాజిక తనిఖీ మండల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిఓ హన్మంత్‌రెడ్డి శక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉదయం 10లకు సమావేశం ప్రారంబం అవుతుందని ఆయన పెర్కోన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో చేపట్టిన ఉపాధి హామీ పథకంపై జరిగిన తనిఖీ వివరాలను సమావేశంలో వెల్లడించనున్నట్లు ఆయన తెలిపారు.

# పూర్ణం సేవలు వెలకట్టలేనివి..!

**నందిగామ ఆగస్టు 22 ప్రభాతవార్త**
ఆపద సమయంలో తలుపు తట్టి అర్థించే వారికి నేనున్నా అని భరోసా ఇచ్చి ధైర్యం ఇచ్చిన పూర్ణ యాదయ్య మన మధ్య లేకపోవడం విచారకరమని నందిగామ మండల అంబేద్కర్ యూత్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు ఏకుల అంజయ్య స్పష్టం చేశారు. శుక్రవారం నందిగామ మండల కేంద్రం అంబేద్కర్ కాలనీలో పూర్ణం యాదయ్య వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ ప్రముఖులు, శ్రేయోభిలాషులు, అభిమానులు , బంధుమిత్రులు ఉన్నారు.

# నీటి పొదుపు ద్వారనే మానవ మనుగడ

## -నందిగామ తహసిల్దార్ రాజేశ్వర్ స్పష్టం

**నందిగామ ఆగస్టు 22 ప్రభతవార్త** జలమే జీవనాధారం అని, ప్రకృతి ప్రసాదించే వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు ఇంకుడు గుంతలు ఎంతో దోహదపడతాయని నందిగామ తహసిల్దార్ రాజేశ్వర్ స్పష్టం చేశారు. శుక్రవారం నందిగామ మండలం చేగూరులో రెండో విడత పనుల జాతర కార్యక్రమంలో ఆయన ఇంకుడు గుంతల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి పొదుపు ద్వారనే మానవ మనుగడ సాధ్యమని, నీటి పొదుపు కోసం ప్రతి ఒక్కరూ తమ ఇంటిలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వీణ, అంగన్వాడీ కార్యకర్తలు శివలీల, లత, మంజుల, ఎలికట్టే కృష్ణయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ సియెట్ మగ్రెడ్డి, ధరూర్ సతీష్ పటేల్, మంచనపల్లి అంజం గౌడ్, మంకాల శ్రీశైలం, ఆవుల శివ, గునుగుర్తి రాజశేఖర్, కావలి భీమయ్య, ఎగ్రోళ్ల ప్రవీణ్, మల్లాపురం శంకర్, బైండ్ల అర్జున్, పోచయ్య మరియు గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### అనుమతి లేకుండా డీజేలు నిర్వహిస్తున్న వారిపై కేసు నమోదు

**తలకొండపల్లి ఆగస్టు22, ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల కేంద్రంలో గురువారం రాత్రి సమయంలో నిబంధనలకు విరుద్ధంగా డీజేలు నడిపిన ముగ్గురుపై కేసు నమోదు చేసి సౌండ్ బాక్స్ లను సీజ్ చేసినట్లు తలకొండపల్లి ఎస్సై ఏ. శ్రీకాంత్ తెలిపారు చుక్కాపూర్ గ్రామానికి చెందిన డీజే యజమాని కడారి కుమార్, తలకొండపల్లి గ్రామానికి చెందిన మార్చ మహేష్, దేవుని పడకల గ్రామానికి చెందిన పులిజాల నవీన్ పైన కేసు నమోదు. నిబంధనలకు విరుద్ధంగా డీజేలు పెట్టి శబ్దకాలుష్యానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# లీకైన పైపుకు మరమ్మతులు చేపట్టిన మిషన్ భగిరథ అధికారులు

( వార్త ప్రభావం)



లీకైన పైపుకు మరమ్మతులు చేపడుతున్న దృశ్యం

**పెద్దేముల్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలంలోని దుగ్గాపూర్ గేటు సమీపంలో గత వారం రోజులుగా పైపు లీకేజైన మిషన్ భగిరథ అధికారులు పట్టించుకోక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఫలితంగా మూడు, నాలుగు రోజుల కోసారి మిషన్ భగిరథ నీరు, పైపు లీకై వారం రోజులు గడుస్తున్న పట్టించుకొని వైనం అని వార్త పత్రికలో ప్రచురితం కావడంతో శుక్రవారం సంబందిత అధికారులు స్పందించి మరమ్మత్తు పనులను చేపట్టినట్లు సూపర్‌వైజర్ అజీమ్ తెలిపారు.

# ఎమ్మెల్యే సహకారంతో బోరు మోటార్లు మంజూరు

## ..ఎఎంసి చైర్మన్ ఎస్.నారాయన్‌రెడ్డి



మోటారును బిగిస్తున్న దృశ్యం

**పెద్దేముల్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో తాగునీటి కోసం పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామానికి రెండు బోరు మోటార్లు మంజూరు చేయించినట్లు కోటపల్లి మార్కెట్ వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం బోరు మోటార్లను బిగించడంతోగ్రామస్థులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంజీవ్, గ్రామ కమిటి అధ్యక్షుడు మైపూస్, సయ్యద్ ఇబ్రాహీం, చాకలి కిష్టప్ప, వడ్డె నర్సిములు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# వంతెనపై లైట్లకు మరమ్మతు పనులు



వంతెనపై బంచ్‌వైరింగ్ పనులు చేస్తున్న మున్సిపల్, విద్యుత్ సిబ్బంది

**ఘట్‌కేసర్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ మాధవరెడ్డి వంతెనపై విద్యుత్‌లైట్లకు మరమ్మత్తు పనులు చేపట్టారు. వర్షాల కారణంగా స్తంభాల లైట్లకు తుప్పు ఏర్పడి తీగలతో లైట్ల సరిగ్గా వెలగకపోవడంతో వంతెనపై చీకటి కమ్ముకొని రాత్రి సమయాల్లో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈసమస్యను మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ విద్యుత్ ఏఈ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ఏఈ మరమ్మత్తు పనులకు ఆదేశించడంతో శుక్రవారం క్రేన్ సహాయంతో మున్సిపల్, విద్యుత్ సిబ్బంది స్తంభాల మధ్య బంచ్ వైర్ ఏర్పాటు చేయించారు. స్తంభాల లైట్లకు తుప్పును శుభ్రం చేయించి మరమ్మత్తులు చేయించారు. మాజీ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్ పనులను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులుయాదవ్, నరసింహచారీ, ప్రభాకర్, లక్ష్మణ్, రమేశ్ పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

- సోమవారం నుండి ఇంటింటికి వెళ్లి జ్వరాల సర్వే నిర్వహించాలి
- శాఖల వారీగా ఈ నెల 31లోపు ప్లాంటేషన్ పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి





వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్. ఆగస్టు 22 ప్రబాతవార్త :**
ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు సీజనల్ వ్యాదులు ప్రబలకుండా చర్యలు చేపట్టడంతో పాటు సోమవారం నుండి ఇంటింటికి వెళ్లి జ్వరాల సర్వేను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి సంబంధిత అదికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి పారిశుద్ధ్య వన మహోత్సవం త్రాగునీటి వసతి, ఇందిరమ్మ ఇళ్లపై ఎంపీడీవోలు, మున్సిపల్ కమీషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ఇంటింటికి తిరిగి జ్వరాల సర్వే చేపట్టాలని అన్నారు. వైద్య అదికారులు, సిబ్బంది సమన్వయం చేసుకుంటూ ప్రజల ఆరోగ్యాలతో ముడిపడి ఉన్న శానిటేషన్ నిర్వహణలో పనులు, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా విధుల నిర్వహించాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాలలో మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్యం పనులు, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండడానికి చర్యలు తీసుకోవాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఉండడానికి ఆయిల్ బాల్స్ ను వాటర్ నిలిచి ఉన్నచోట వేయాలన్నారు. ట్యాంకులలో నిల్వ ఉన్ననీటి మొత్తాన్ని పారవేయాలన్నారు. ఓహెచ్‌యస్ఆర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు బ్లీచింగ్, క్లోరినేషన్‌తో శుభ్రం చేసి కొత్త నీటిని నింపాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఉండేందుకకు ప్రతిరోజు ఫాగింగ్ చేయించాలని అన్నారు. వన మహోత్సవం పై సమీక్షిస్తూ జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను వందశాతం సాధించేందుకు శాఖల వారీగా లక్ష్యాలను ఈ నెల 31వ తేదీలోపు ప్లాంటేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లపై సమీక్షిస్తూ గ్రౌండింగ్ చేసి బేస్మెంట్ లెవెల్ వరకు వచ్చిన ఇండ్లకు పేమెంట్ చేయాలని, త్వరగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, సంబంధిత అదికారులు తదితరులు పాలొన్నారు.

# నిరుద్యోగ యవతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి : ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

**పెద్దేముల్, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి ప్రజాప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతు నిరుద్యోగ యువతపైప్రత్యేక దృష్టి సారించిందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండలం ఇందూరులో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూరులో నెలకొల్పుతున్న ఏటిసి ( అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) లో వివిద రకాల ఉద్యోగాలైన మెకానిక్ ఎలక్ట్రిక్, సిఎంసిమెషినింగ్ టెక్నిషియన్, బిసివివి, ఇంజనీరింగ్ డిజైనింగ్ టెక్నిక్, డిజిటల్ మానుప్యాక్చరింగ్ తదితర వాటికి దరఖాస్తు చేసుకొవచ్చని అన్నారు. ఇట్టి అవకాశాన్నినిరుద్యోగ యువత సద్వినీయోగం చేసుకోవాలని అన్నారు. తక్కువ సమయంలోనే తాండూరు నియోజకవర్గంలో 9 సబ్‌స్టేషన్లను, 50 ట్రాన్స్‌పార్మర్లను ఇచ్చినఘనత కాంగ్రెస్‌దేనని అన్నారు. రూ. 90 కోట్లతో కోటపల్లి ప్రాజెక్టు అధునీకరణ పనులను త్వరలోనే చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, మాజీ డిసిసిబి చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి, టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ యండి.రియాజ్, కోటపల్లి మార్కెట్ కమిటి చైర్మెన్ అంజయ్య, వెస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు కొండపురం గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్ కుమార్ గుప్త, నాయకులు ఎల్లారెడ్డి, శోభారాణి, బుజ్జమ్మ, జితేందర్‌రెడ్డి, కొమ్ము గోపాల్‌రెడ్డి, కోహీర్ రవి, డివై నర్సిములు, ఉప్పరి మల్లేశం, రుద్రార మహిపాల్‌రెడ్డి, ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, ఇందూరు నరేందర్, ప్రకాష్, బందెన్న, కోటపల్లి బందెప్ప, బుజ్జమ్మ, నాగులపల్లి శేఖర్, బుద్దారం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

# మున్సిపల్ కార్మికులకు బకాయిల వేతనాలు చెల్లించాలంటూ ఆందోళన





అలియాబాద్‌లో మున్సిపల్ కార్మికులు బకాయిలు వేతనాలు, బిల్లులు చెల్లించాలని ఆందోళన చేసిన దృశ్యం

**శామీర్‌పేట, ఆగస్టు 22, ప్రభాతవార్త**
మున్సిపల్ కార్మికులకు బకాయిలుగ ఉన్న వేతనాలు, గతంలో గ్రామపంచాయతీల బకాయి వేతనాలు, పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్‌లో ఉన్న గ్రంధాలయం వద్ద మున్సిపల్ కార్మికుల సర్వసభ్య సమావేశం యూనియన్ నాయకులు ఆరోగ్యం, ముత్యాలు ల ఆధ్వర్యంలో జరిగింది. మున్సిపల్ కార్మికులకు సకాలంలో వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నట్లు, అదే విధంగ గతంలో గ్రామపంచాయతీలుగ ఉన్న సమయంలోనూ కార్మికులకు వేతనాలు పెండింగ్‌లో ఉన్నట్లు వాటిని వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కార్మికులకు వెంటనే ఈఎస్ఐ, పిఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించటానికి తగు చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు ఎన్.శ్రీనివాస్, మున్సిపల్ కార్మికులు కృష్ణ, లలిత, లత, మంజుల, లింగయ్య, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

# ట్రాక్ పహారా సిబ్బందికి ప్రాణాపాయస్థితులు

**ఘట్‌కేసర్, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ రైల్వే సెక్షన్ యూనిట్-03లో రాత్రి పహారా సిబ్బందికి ప్రాణాపాయ పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్ఎఫ్‌సీనగర్, అంకుశాపూర్, అవుషాపూర్ల నుంచి ఉన్న రైల్వేట్రాక్‌ను రాత్రి సమయాల్లో యూనిట్-03 సిబ్బంది పర్యవేక్షిస్తుంటారు. రాత్రి వేళల్లో అడవి పందులు, నక్కలు ఇతర అటవీ జంతువులు మార్గమధ్యలో ఎదురవుతుండగా అవి దాడి చేసే ప్రమాదం లేకపోలేదు. ట్రాక్ భద్రత కోసం రైల్వే అధికారులు సిబ్బందిని పెంచకపోవడంతో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ట్రాక్ భద్రత కోసం కనీసం ఇద్దరు సిబ్బందిని 3ఏ, 3బి పహారా విధులకు పంపాలని సిబ్బందది కోరుతున్నారు. రాత్రి పూట ప్రమాదవశాత్తు అటవీ జంతువులు రైళ్ల ఢీకొని మృత్యువాత పడుతున్నాయని తెలిపారు. ట్రాక్‌కు ఏలాంటి అపాయం లేకుండా జాగ్రత్తగా చూడాల్సీ ఉంటుందని, రైల్వే అధికారులు తక్షణ చర్యలో భాగంగా రాత్రి పహారా సిబ్బంది ప్రాణాలు రక్షించడానికి అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# హెచ్‌ఆర్‌డిసి బిటి రోడ్డు పనుల పరిశీలన



రోడ్డు పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

**ఘట్‌కేసర్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పట్టణంలో జరుగుతున్న బిటి రోడ్డు పనులను శుక్రవారం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ పరిశీలించారు. హెచ్‌ఆర్‌డిసి నిధులతో పట్టణంలో బిటి రోడ్డు పనులను చేపడుతున్నారు. పాతరహదారి కొన్ని సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోక గుంతలు పడి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో హెచ్‌ఆర్‌డిసి నిధుల నుంచి రూ.30 కోట్లు మంజూరు కాగా పనులను ఆలస్యంగా చేపట్టారు. యంనంపేట్ చౌరస్తా నుంచి మాధవరెడ్డి వంతెన వరకు బిటి రోడ్డు వేస్తున్నారు. ఈమేరకు రహదారిపై దుమ్ముదూళితో వస్తుండటంతో అధికారులు పనులను వేగవంతం చేసేందుకు జర్మన్ టెక్నాలజీతో పనులు చర్యలు తీసుకుంటున్నారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్ రోడ్డు పనులను చూసి వివరాలు తెలుసుకున్నారు. మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గ మాత బోనాలు

## హాజరైన ఎమ్మెల్యే కశిరెడ్డి ,మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్



బోనాలు ఉత్సవాలు పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**తలకొండపల్లి ఆగస్టు 22, ప్రభాతవార్త:**
తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో గల దుర్గామాత బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ బోనాలు ఉత్సవాలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ లు ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలందరూ ఐక్యమత్యంతో ఉండాలని గ్రామదేవతల కొలువుతో గ్రామంలో పాడిపంటలు బండి ప్రజలందరు సుఖశాంతులతో ఉండాలని వారు కోరుకున్నారు. అనంతరం నిర్వహించిన ఎడ్ల బండి ఉత్సవాల్లో వాళ్ళు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోకూరు ప్రభాకర్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు కుమ్మరి శంకర్, మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ, శతాబ్ది టౌన్షిప్ అధినేత శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు జోతయ్య ,రమేష్ , చవిటి విజయ్, రవి, మాజీ ఎంపిటిసి జోగ్ రమేష్, శ్రీనివాసమూర్తి, పాల్గొన్నారు.

### వినాయక ఉత్సవాలపై అధికారుల సమీక్షా సమావేశం



తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో వినాయక ఉత్సవాల నిర్వాహణ విషయంపై సమీక్షించిన మున్సిపల్ కమిషనర్ జ్యోతి, సిఐ శ్రీనాథ్, పలువురు అధికారుల దృశ్యం

**శామీర్‌పేట, ఆగస్టు 22, ప్రభాతవార్త**
తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో వినాయక ఉత్సవాలపై కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశంను నిర్వహించారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో వినాయక ఉత్సవాలపై సమీక్ష సమావేశం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు మున్సిపల్ కమిషనర్ జ్యోతి సూచించారు. ఉత్సవాల నిర్వాహణ ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలన్నారు. ఆ తరువాత శామీర్‌పేట పెద్ద చెరువును అధికారుల బృందం సందర్శించి నిమజ్జనం కోసం క్రేన్‌లు, బారికేడ్స్, లైటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట సిఐ శ్రీనాథ్, మేడ్చల్ ట్రాఫిక్ సిఐ బి.మధుసూదన్, శామీర్‌పేట ఎస్ఐ శశివర్ధన్‌రెడ్డి, ఇరిగేషన్ ఎఈఈ రాజీవ్‌కుమార్‌సింగ్, విద్యుత్ ఎఇ రాఘవేంద్ర, మెడికల్ ఆఫీసర్ విజయనిర్మల, డిఇ సునీత, జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, ఆర్‌అండ్‌బి, ఇరిగేషన్ పలువురు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గురుకుల్ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



ఇంటర్ విద్యార్థులకు పుస్తకాలు అందజేసిన హనుమాన్, దేవేందర్ , పులకంటి సభ్యులు

**ఘట్‌కేసర్, ఆగష్టు 22, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ గురుకుల్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పరీక్షల నోట్‌పుస్తకాలను పంపిణీ చేశారు. పులకంటి సభ్యుల ద్వారా మున్సిపల్ బిజెపి మాజీ అధ్యక్షులు విప్పర్ల హనుమాన్, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్‌ల సహకారంతో ఇంటర్ విద్యార్థులకు అవసరమైన పరీక్షల నోట్ పుస్తకాలను అందజేశారు. ఈసందర్భంగా టీచర్లు వారిని శాలువాలు కప్పి సన్మానం చేశారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుకుంటున్న విద్యార్థులలను ప్రోత్సహించాలని కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీకృష్ణభగవాన్ ఊరేగింపు



శ్రీకృష్ణుని ఊరేగింపులో పాల్గొన్న మాజీ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, మాజీ చైర్‌పర్సన్ పావనియాదవ్

**ఘట్‌కేసర్, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ బాలాజీనగర్‌లో శుక్రవారం శ్రీకృష్ణభగవానుడి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. త్రైతసిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞానవేదిక ఘట్‌కేసర్, భువనగిరి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డిలు శ్రీకృష్ణభగవాన్‌కు పూజలు చేసి ఊరేగింపులో పాల్గొన్నారు. సమితి సభ్యులు శ్రీకృష్ణాష్టమి రోజున ఘట్‌కేసర్ బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ పక్కన వేదిక ఏర్పాటు చేసి శ్రీకృష్ణాభగవాన్‌ని ప్రతిమను ప్రతిష్టించి ప్రతిరోజు ఉదయం, సాయంత్రం జ్ఞానరీత్యా నిత్యపూజలు, భగవద్గీత శ్లోక పారాయణం చేసి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. బాలాజీనగర్ నుంచి కొండాపూర్ రోడ్డులో ఇడబ్ల్యుఎస్‌కాలనీ వరకు ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీకృష్ణ నినాదాలతో కళాకారుల బృందం ఊరేగింపు జరిపారు. మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, త్రైతసిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞానవేదిక ఉత్సవ కమిటీ అధ్యక్షులు దేవేంద్రభాస్కర్, నిర్వహకులు అధ్యక్షులు బీరకాయల దేవేందర్, గద్దె భాస్కర్, నక్క నరసింహ, నక్క లింగస్వామి, బోయిని శంకర్, తుమ్మల సత్యనారాయణ, గుర్క కుమార్, రామకృష్ణ, నాగరాజు, శివరామకృష్ణ, నాగపురి, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల అరెస్ట్..విడుదల



పోలీస్‌స్టేషన్‌లో బిజెపి నాయకులు

**ఘట్‌కేసర్, ఆగష్టు 22, ప్రభాతవార్త:**
బిజెపి ఛలో సెక్రటేరియేట్ పిలుపుతో శుక్రవారం ఘట్‌కేసర్ పోలీసులు బిజెపి నాయకులను అరెస్ట్ చేశారు. జూబ్లీహిల్స్‌లో పెద్దమ్మ అమ్మవారి పాక్షిక ఆలయాన్ని కూల్చివేతను నిరసిస్తూ బిజెపి రాష్ట్ర శాఖ సచివాలయ ముట్టడికి పిలుపునివ్వగా ఘట్‌కేసర్ నుంచి ఆపార్టీ నాయకులు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.బాలస్వామి ఆధ్వర్యంలో పోలీసులు మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు విప్పర్ల హనుమాన్, కట్ట రాజశేఖర్‌రెడ్డిలను వాళ్ల ఇళ్ల వద్ద అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పీఎస్‌లో ఉండగా సాయంత్రం తమ సొంతపూచికత్తుపై నాయకులను విడుదల చేశారు. పోలీసుల మందస్తు అరెస్ట్‌పై నాయకులు నిరసన తెలిపారు.

# నానోయూరియా నానోడిఎపి వాడకంపై రైతులు దృష్టి సరించాలి

**గుమ్మడిదల, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
గుమ్మడిదలమండలంలో జిల్లావ్యవసాయాధికారి కె.శివప్రసాద్ అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించి రైతును ఉద్దేశించి మాట్లాడారు. యూరియాకుబదులు రైతులు వివిధరకాల పంటలలో అధికంగా యూరియా వాడుచున్నారని దీనివలన భూసారం దెబ్బతినడమే కాకుండా చీడపీడలు అధికంగా వచ్చే అవకాశం ఉందని తెలిపారు. కావున రైతులు యూరియా, డిఏపి బదులుగా నూతన టెక్నాలజీ అయిన నానో యూరియా డిఏపి వాడడం అలవాటు చేసుకోవాలని తెలిపారు. నానో యూరియా ఎకరానికి 500 ఎంఎల్ (అరలీటరు) పిచికారీ చెయ్యడం కానీ ఇతర అదుగుమందులతో కలిపి చల్లడం కానీ చేస్తే సరిపోతుంది, దీనివల్ల మొక్కలకు త్వరగా అందడంతోపాటు అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్‌లో రైతులు ఘన యూరియా కోసం ఎదురు చూడకుండా ద్రవ యూరియా వాడటం అలవాటు చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం గుమ్మడిదల మండలంలో దాదాపు 500ఎకరాల వివిధరకాల పంటలకు (వరి, మొక్కజొన్న, పత్తి, కంది, కూరగాయలు) వాడారని, మంచిఫలితాలు కన్పించడం గమనించారని రైతులను అభినందించారు. స్థానిక ఎరువుల షాపు వద్ద నానో (ద్రవ)యూరియా వాడటంపై రైతులతో మాట్లాడారు.

# కస్తూర్బా పాఠశాలలో మెగా ప్లాంటేషన్

**జోగిపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
వంద రోజుల కార్యాచరణలో భాగంగా జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని కస్తూర్బా పాఠశాలలో శుక్రవారంనాడు మెగా ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పలు రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ మొక్కలు పెంచటం వల్ల పర్యావరణ సమతౌల్యం కాపాడగలుగుతామని తెలిపారు. ప్రతి ఒక్కరు మొక్కలను బాధ్యతగా నాటాలని సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ యస్.జ్యోతి, మున్సిపల్ ఎఇఇ శ్రీకాంత్, సీనియర్ అసిస్టెంట్ బి.శ్రీధర్, సిబ్బంది ఇఫ్తికార్ ఆలి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

**గుమ్మడిదల, ఆగష్టు 22, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మండలం మున్సిపాలిటీ పరిధిలోని గుమ్మడిదల 132 కెవి స్టేషన్‌లో 33కెవి దుండిగల్ బ్రేకర్ మరమ్మతుల కారణంగా దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీ 33/11 కెవి సబ్ స్టేషన్‌లో 33/11 కెవి ప్రకృతి నివాస్‌కు బొంతపల్లి, దోమడుగు ఇండస్ట్రియల్ ఫీడర్లపై ఉన్న పరిశ్రమలు అన్నారం, దోమడుగు, వీరభద్రనగర్‌లకు శనివారము ఉదయం 12:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ప్రకటనలో ఎడిఈ దుర్గాప్రసాద్ గుమ్మడిదల, బొంతపల్లి జిన్నారం ఎఈలు రవీందర్, వెంకటేశ్వర్లు తెలిపారు. వినియోగదారులు, పారిశ్రామికవేత్తలు, గృహ వినియోగ దారులు, దుకాణదారులు సహకరించాలని వారు కోరారు.

IN THE COURT OF THE HON'BLE
XV ADDITIONAL
DISTRICT & SESSIONS
JUDGE, RANGA REDDY
DISTRICT: AT IBRAHIMPATNAM
G.W.O.P. No. 13 OF 2025

Between:
MEGAVATH SHANTHI, ...Petitioner
AND
ALL CONCERNED ...Respondents

TO,
ALL CONCERNED
Please take notice that the Petitioner herein i.e. Meghavath Shanthi has filed the above petition for the purpose of permission to dispose of the petition schedule property; all that part and parcel of the bearing Open Plot No. 07 Part admeasuring 200 Sq. Yds, in Sy. No. 342 & 343 situated at Maheshwaram Village & Mandal, Ranga Reddy District, vide Registered Sale Deed No. 7150/2007, dated 28-05-2007, registered at SRO Maheshwaram, Ranga Reddy District (in which minors are having ½ share), on the file of XV Additional District & Sessions Judge, Ranga Reddy District, At Ibrahimpatnam. The above petition is posted on 01-09-2025 for the objections if any from person or persons in respect of the claim made by the petitioner may appear before the said Hon'ble Court at 10.30 AM on 01-09-2025 by person or through an Advocate, failing which the Hon'ble court may be constrained to decide the above petition as per law.
// By order of the Hon'ble Court //
L. Srinivas
Advocate
Maheshwaram,
Ranga Reddy District
Cell No.9912711501

## సమాజానికి మార్గదర్శకం ఆధ్యాత్మికం

### -మాజీ ఎంపిపి పెన్నింటి మధుసూదన్ రెడ్డి



**కొత్తూరు ఆగస్టు 22 ప్రభాతవార్త**

సమాజంలో ఆధ్యాత్మికత భావన పెంపొందించుకోవడం అత్యంత అవసర మని మాజీ ఎంపీపీ పెన్నింటి మధుసూదన్ రెడ్డి అన్నారు. ఇది కేవలం ఆలయాల నిర్మాణం, భగవంతుని కృప ద్వారానే సాధ్యమవుతుందని పే ర్కొన్నారు. కొత్తూరు మండలంలోని వైఎం తండాలో నూతనంగా నిర్మి స్తున్న లింగ బసవేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి తన వంతు సహకా రంగా 1,01,116 రూపాయల విరాళాన్ని ఆలయ నిర్మాణ అభివృద్ధి కమిటీ సభ్యులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మా ట్లాడుతూ, ఆధ్యాత్మికత మానవుడి జీవితానికి వెలుగుని అందించే శక్తి. దేవాలయాలు కేవలం ఆరాధనా స్థలాలు మాత్రమే కాదు, సమాజానికి ధర్మబోధ చేసే కేంద్రాలు, అని ఆయన అన్నారు. విరాళం స్వీకరించిన కమిటీ సభ్యులు మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డిని ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు అరుణ రమేష్ నాయక్, రవి నాయక్, మాజీ ఉపసర్పంచ్ నరసింహారెడ్డి, మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్, డాకి రామచంద్రనాయక్, మాజీ ఉప సర్పంచ్ దశరథ్ నాయక్, జయేందర్ రెడ్డి, రాములు గౌడ్, బోకుల రాజు, శ్రీను, గోవిందు నాయక్, బాబు రాజు నాయక్, పూజారి ముని బాబూజీ, రామ చందర్ నాయక్, నార్య నాయక్, నరేష్ నాయక్, తండావాసులు హను మంతు, రాములు, హీర్య బాపూజీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ



రమేష్‌ను అభినందించిన గ్రామ ప్రత్యేక అధికారి ఎంఈఓ చంద్రశేఖర్

**కేశంపేట ఆగస్టు 22 ప్రభాతవార్త**

కేశంపేట మండల పరిధిలోని చింతకుంటపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథ మిక పాఠశాల విద్యార్థులకు సామజిక సేవకుడు బి ఆర్ ఎస్ యువ నాయ కులు పోచమోని రమేష్ యాదవ్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠ శాలలో చదువుతున్న 20 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ శుక్రవా రం గ్రామ ప్రత్యేక అధికారి చంద్రశేఖర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గ్రామ యువత, గ్రామ పెద్దలు ప్రోత్సహం అందించి గ్రామంలో 1వ తరగతి నుడి 5వ తరగతి వరకు గ్రామ పాఠ శాలలో విద్యార్థులని చేర్పించాలని అన్నారు, ఇక్కడ మంచి అర్హత కలిగిన ఉపాధ్యాయుల చేత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందివ్వడం జరు గుతుందని తెలిపారు. గ్రామ పాఠశాల విద్యార్థులకు యువకులు రమేష్ యాదవ్ లాంటి వారు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందిచలని, విద్యార్థులకు బ్యాగ్స్ అందించిన రమేష్ యాదవ్ ను గ్రామస్తులు ప్రత్యేక అధికారి చంద్రశేఖర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుచరిత, షహీన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మురళి, గ్రామస్తులు పెద్దలు కొండల్ రెడ్డి, యాదయ్య, రమేష్, మల్లేష్, గురు ప్రసాద్, వెంకటయ్య, శ్రీకాంత్, రవి, రాజేందర్, శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి, వీరేష్, మైబెల్లి, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్కూల్‌ని సందర్శించిన తెలంగాణ బంజారా క్రాఫ్ట్ కౌన్సిల్ సభ్యులు



**మంచాల ,ఆగస్టు 22, ప్రభాతవార్త :**

బంజారా పిల్లలకు చిన్నప్పటి నుండి బంజారా సంస్కృతి, సాంప్రదాయాల కు సంబంధించిన కలలను నేర్పడానికి కృషి చేస్తామని బంజారా క్రాఫ్ట్ కౌన్సిల్ సభ్యులు నార్ని విజయలక్ష్మీ తెలిపారు.మంచాల మండలం ఎల్లమ్మ తండా గ్రామ మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు తెలంగాణ బంజారా క్రాఫ్ట్ కౌన్సిల్ సభ్యులు నార్ని విజయలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బంజారా పిల్లలకు చిన్నప్పటి నుండి బంజారా సంస్కృతి సాంప్రదాయా లకు సంబంధించిన కళలను నేర్పడానికై ఒక విద్యా వాలంటరీ నియమి స్తామని, డిజిటల్ తరగతులు నిర్వహణకై కంప్యూటర్ ల్యాబ్, ఒక ఇన్స్పెక్టర్ ని కూడా నియాకం చేయుటకు కృషి చేస్తామని, అలాగే ప్రభుత్వ పాఠశా లకు ఎలాంటి సహాయ సహకారాలకై కూడా మేము సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బంజారా క్రాఫ్ట్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి అర్జున్ నార్ని, మీనా అప్పేధర ఉషా సర్వారాయుడు, మీనాక్షి నిర్మల, వసంత్ కుమార్, నివేదిత, సరోజ్ భుజాని వారి బృందం దాదాపు 40 మంది, ట్రైబల్ టీచర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్య దర్శి రవీందర్ నాయక్, నీడిల్ క్రాఫ్ట్ సభ్యులు కేతావత్ లక్ష్మీబాయి, పద్మనాయక్, అనసూయఅంగూరి, నీడిల్ క్రాఫ్ట్ లో పనిచేస్తున్న గ్రామానికి చెందిన 150 మంది మహిళలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్, ఉపాధ్యాయులు పద్మ రాణి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టులతో భయపెట్టి ఉద్యమాన్ని ఆపలేరు

### -జిల్లా సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి



**కేశంపేట ఆగస్టు 22 ప్రభాతవార్త**

అరెస్టులతో భయ పెట్టి ఉద్యమాన్ని ఆపలేరు అని అన్నారు బిజెపి సీనియర్ నాయకుడు భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక శాఖ కోకన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి. హైదరాబాదులో అకాల వర్షాలు వినాయక చవితి సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజల భద్రత ఎంతో ముఖ్యమని రంగారెడ్డి జిల్లా బిజెపి సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రమాదభరితంగా క్రిందకు వేలాడే కరెంటు వైర్లు చెట్ల కొమ్మలు డ్రైనేజీలు అస్తవ్యస్తంగా తయారై సామాన్య ప్రజల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాట మాడుతుందన్నారు. ఇటీవల హైదరాబాద్ లో జరిగిన సంఘటనలు ప్రాణనష్టానికి బాధ్యత వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ప్రజల కోసం నిరంతరం మా పోరాటాలు కొనసాగిస్తామని, అరెస్టులతో మమ్మల్ని గాని మా పోరాటాలను గాని ఆపలేరు అని అన్నారు. మహా నగర విషమ పరిస్థితులనుండి ప్రజలను కాపాడి వినాయక చవితి సంబ రాలు ఘనంగా ఘనంగా జరిగే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్టు కాబడిన వారిలో బిజెపి సీనియర్ నాయకులు మున్నూరు యుగంధర్, మల్లేష్, మహేష్ ఉన్నారు.



చింతకుంటపల్లి గ్రామంలో పనుల జాతర ప్రారంభిస్తున్న ప్రత్యేక అధికారి చంద్రశేఖర్



కొత్తూరు మండలంలో పరిధిలోని గ్రామాలలో పనుల జాతర ప్రారంభిస్తున్న అధికారులు



గాలిగూడ గ్రామంలో ఇంకుడు గుంతకు భూమిపూజ చేస్తున్న ఎంపిఓ హన్మంత్‌రెడ్డి



చేగుర్‌లో ఇంకోడు గొంతులకు భూమి పూజ చేసిన తహసిల్దార్ రాజేశ్వర్.

## అట్టహాసంగా ప్రారంభమైన పనులు జాతర

**కేశంపేట మండలంలో...**

**కేశంపేట ఆగస్టు 22 ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని చింతకుంటపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర 2025 కార్యక్రమాన్ని శుక్ర వారం ప్రారంభించిన గ్రామ ప్రత్యేక అధికారి చంద్రశేఖర్. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి ప్రజలకు కార్యక్రమం గురించి వివరించారు, అనంతరం గ్రామంలో బ్రభుత్వ సహకారంతో నిర్మించిన క్యాటిల్ షెడ్డుని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అన్నమోని మల్లేష్ యాదవ్, గ్రామపంచాయతీ కార్యదర్శి మురళి, గ్రామస్తులు శ్రీశైలం యాదవ్, యాదవ సంఘం అధ్యక్షులు బైకని మల్లేష్ యాదవ్,అనేమోని శ్రీను, రాజు రెడ్డి, సుభద్రమ్మ, అనేమోని రాఘవేందర్, బైకని కృష్ణయ్య, పోచమని వెంకటయ్య, వట్టేలా కుమార్, ఆకుల శంకరయ్య,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

**పాపిరెడ్డి గూడ గ్రామంలో**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర 2025 సంవత్సరానికి సంబంధించిన కార్యక్రమాన్ని శుక్రవారం పాపిరెడ్డి గూడ గ్రామంలో మండల ప్రత్యేక అధికారి సుజాత, ఎంపీడీవో కిష్టయ్య లు ప్రారంభించారు. గ్రామాలలో అభివృద్ధి పనులలో భాగంగా ఉపాధి హామీ పనులు, పల్లెల్లో మౌలిక వసతులు, పారిశుద్ధం, గ్రామాల అభివృద్ధికై చెయ్యాల్సిన పనులు, కొత్త పనులను చేపట్టడం వంటి మొదలైన వాటిపై ప్రభుత్వం చేపట్టాల్సిన పనులను ప్రజలకు వివరించారు. గ్రామానికి చెందిన కటిక హనుమంతు రైతు పశువుల పాక షెడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం మండల పరిధిలోని సంగెం గ్రామపంచాయతీలో గల 10 శాతం భూమిలో ఈడెండ్ ప్లాంటేషన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఎంపీడీవో కిష్టయ్య మాట్లాడుతూ 2025 పనుల జాతర ప్రారంభోత్సవం శుక్రవారం నుండి అన్ని గ్రామపంచాయతీలలో నిర్వహించడం తోపాటు గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో కిష్టయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ అజీజ్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

**కొత్తూరు మండలంలో**

**కొత్తూరు ఆగస్టు 22 ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనుల మేళా మురికి కాలువల నుంచి అంగన్‌వాడి భవనాల వరకు విస్తృత పనులు. కమీషనర్ పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు పనుల జాతర 2025 లో భాగంగా కొత్తూరు మండలంలోని గ్రామాలలో పనుల జాతర కార్యక్రమంలో వివిధ కార్యక్రమాల పనులను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి మరింత అంకితభావంతో ప్రజలను భాగస్వామ్యం చేయడానికి శుక్రవారం గ్రామ పంచాయతీలలో పలు అభివృద్ధి పనులలో భాగంగా కొత్తూర్ మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో పనుల జాతర20 25 కార్యక్రమంలో భాగంగా డంపింగ్ యార్డ్ పనులు ఉద్యానవనం మురికి కాలువలు ఇంకుడు గుంతల నిర్మాణం అంగన్ వాడి భవన నిర్మాణం మునగ తోట పెంపకం కంపోస్ట్ ఫిట్ తదితర పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుంధతి మరియు వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లేడు చౌదరిగూడెం మండలంలో..**

**జిల్లేడు చౌదరిగూడెం, ఆగస్టు, 22, (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్మాత్మకంగ నిర్వహించిన జాతీయ ఉపాధి హామీ పథకం పనుల జాతర 2025 కార్యక్రమం విజయవంతంగ కొనసాగింది. జిల్లేడు చౌదరిగూడ మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులు జాతర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని గాలిగూడ, పెద్ద ఎల్కిచర్ల తదితర గ్రామాలలో ఎంపిఓ హన్మంత్‌రెడ్డి నూతన పనులకు శంఖుస్థాపన చేసి ప్రారంబించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మెరకు మండలంలోని అన్ని గ్రామాలలో 9.72లక్షల పనులను ప్రారంబించి ప్రొసిడింగ్‌లు అందజేసినట్లు తెలిపారు. ఈ నిధులతో ప్రస్తుతం పనులు ప్రారంబం అయినట్లు ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు. బిసి సెల్ తాలుక అధ్యక్షుడు చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు వద్దె వెంకట్‌రాములు, మార్కెట్ కమిటి డైరెక్టర్ వెంకటనర్సింహారెడ్డి, మాజి ఎంపిటిసి రజిత, టెక్నికల్ అసిస్టేంట్‌లు లక్ష్మారెడ్డి, వినోద్ కుమార్, దేఒజి, మాజి సర్పంచ్ యాదయ్య, మల్లేష్ యాదవ్, పంచాయితీ కార్యదర్శి పాండురంగంగౌడ్, శ్రీనివాస్, ఖలీల్, లింగంగౌడ్, లక్ష్మయ్యగౌడ్, ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టేంట్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**నందిగామ మండలంలో...**

**నందిగామ ఆగస్టు 22 ప్రభాతవార్త :** నందిగామ మండలంలో 19 గ్రామపంచాయతీలో చేపట్టిన ఉపాధి పనుల జాతరను విజయవంతం చేయాలని నందిగామ తహసిల్దార్ రాజేశ్వర్ ,ఎంపీడీవో సుమతి అన్నారు. శుక్రవారం నందిగామ, అంతిరెడ్డిగూడ, నందిగామ, సిడితండ, రంగాపూర్, చేగూర్ ఆయా గ్రామపంచాయతీలో ఉపాధి పనుల జాతరకు అపూర్వ స్పందన లభించింది.అంత రెడ్డి గూడ గ్రామ పంచాయతీలో అంగన్వాడి కేంద్రానికి భూమి పూజ చేశారు. నందిగామ బస్టాండ్ ముఖ్య కూడలి వద్ద మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్మాణ పనులకు, రంగాపూర్, సిడి తండ,చేగూర్ లలో ఇంకుడు గుంతలకు భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు మల్లికార్జున్ రెడ్డి, ముదావత్ రవీందర్ నాయక్ , వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, దేపల్లె కుమార్ గౌడ్, కాంగ్రెస్ నేతలు జిల్లెల్ల ర్నారెడ్డి, జిల్లెల్ల బాల్ రెడ్డి ,దేపల్లె శంకరయ్య గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహులు, మంకాల శ్రీశైలం, ఆకుల జ్ఞానేశ్వర్, నవపేట్ రవీందర్ గౌడ్, డైరెక్టర్లు మేక్కొండ రామస్వామి, అంజు యాదవ్, కుందారం వెంకటరెడ్డి, నాయకులు ఎదిరే శ్రీకాంత్ గౌడ్, బి కృష్ణారెడ్డి, బి జంగయ్య గౌడ్, బొమ్మ గళ్ళ నర్సింలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలోనే బడుగులకు సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే యాదయ్య



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**షాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

ఇందిరమ్మ రాజ్యంలోనే బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. షాబాద్ మండల పరిదిలో రూ.18 కోట్ల 60 లక్షలతో బీటీ రోడ్లు ఆస్పల్లిగూడ నుండి మీరాపూర్ వరకు మల్లారెడ్డిగూడ నుండి ఎర్రోనిగూడ వరకు, షాబాద్ యాదవ్నగర్ కాలనీ నుండి ఆస్పల్లిగూడ వరకు, అంతారం నుండి కేసారం వరకు బీటీ రోడ్లు మంజూరైయ్యాయి. మండల పరిధిలోని ఆస్పల్లిగూడలో జరిగిన పనుల జాతర కార్యక్రమంలో శుక్రవారం పాల్గొన్నారు. ఎన్ఆర్ఈజీఎన్ రూ. 5లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డునుజల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మదుసూదనరెడ్డితో కలిసి ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో బీటీ రోడ్లతో గ్రామాలకు మహర్దశ వచ్చిందన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు, ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్. చేవెళ్ల ఏఎంసీ చైర్మన్ పెంటయ్య గౌడ్, ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, ఎంపిడివో ఆవర్ణ, పీఆర్ డీఈఈ విజయ్కుమార్, ఏపీవో వీరాసింగ్, మాజీ ఎంపీటీసీలు చెన్నయ్య, అశోక్, మాజీ సర్పంచులు ప్రతాప్రెడ్డి, నర్సిం హులు, శ్రీనివాస్ గౌడ్, మహేందర్ గౌడ్. రవీందర్నాయక్, యాదగిరి, బుచ్చయ్య, నాయకులు రాహుల్ గుప్తా, చేవెళ్ల స్వామి, సుభాష్ రెడ్డి , మాదవరెడ్డి, సూర్యగౌడ్, ప్రభాకర్రెరెడ్డి, కిషోర్ నాయక్. కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నేను తాండూరు ప్రజల సేవకుడిని

### -నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన ధ్యేయం
### -ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి



ఇందూరులో అంగన్‌వాడి భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

**పెద్దేముల్, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

ప్రజలు తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించారని, అందుకు తాను తాండూరు ప్రాంత సేవకుడినని, ప్రజల సేవచేయడమే తన ప్రధాన కర్తవ్య మని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. పల్లెల్లో మౌళిక వసతుల కల్పనే లక్ష్యంగా పనుల జాతరలో భాగంగా శుక్రవారంపెద్దేముల్ మండలంలోని బండపల్లి, ఇందూరులో రూ. 16 లక్షలతో నిర్మించే అంగన్‌వాడి భవనాలకు శంకుస్థాపన, సిద్దన్నమడుగుతాండాలో రూ. 20 లక్షలతోగ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో రూ. 8కోట్లతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు చెప్పారు. తాండూరు నియోజకవర్గ అభివృద్దే తన ప్రధాన ధ్యేయమని అన్నారు. ఇచ్చిన హామీల ప్రకారంసంక్షేమ పథకాలను అమలు చేస్తు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు దూసుకెళుతుందని అన్నారు. అనంతరం ఇంకుడు గుంతలు, పశువుల షెడ్లు, కోళ్ళ ఫామ్‌లు,మేకల షెడ్లు లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధానకార్యదర్శి ధారాసింగ్, మాజీ డిసిసిబి చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి,టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ యండి.రియాజ్, కోటపల్లి ఎఎంసి చైర్మెన్ అంజయ్య, వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొండపురంగోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్‌కుమార్ గుప్తా, నాయకులు శోభారాణి, ఎల్లారెడ్డి, జితేందర్‌రెడ్డి, డివైనర్సిములు, కొమ్ము గోపాల్‌రెడ్డి, ఉప్పరి మల్లేశం,రుద్రారం మహిపాల్‌రెడ్డి, ఎస్.శ్రీనివాస్ రెడ్డి, కోహీర్ రవి, ఇందూరు నరేందర్, ప్రకాష్, బందెన్న,కోటపల్లి బందెప్ప, బుజ్జమ్మ, బుద్దారం వెంకటయ్య,నాగులపల్లి శేఖర్, మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ, తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్, ఏపిఓ నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో వినాయక ఉత్సవాలు జరుపుకోవాలి




అలియాబాద్ చౌరస్తా వద్ద శుభం గార్డెన్‌లో వినాయక ఉత్సవాల నిర్వాహణపై జరిగిన సమావేశంలో పాల్గొన్న పలువురు పోలీసు అధికారులు, మున్సిపల్ అధికారులు, బిజియుఎస్ వారు, తదితరుల దృశ్యం

**శామీర్‌పేట, ఆగస్టు 22, ప్రభాతవార్త**

వినాయక ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శామీర్‌పేట ఉమ్మడి మండలంలో వినాయక మండపాల నిర్వాహకులకు అవగాహన కల్పించారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ చౌరస్తా వద్ద శుభం గార్డెన్‌లో వినాయక మండపాల నిర్వాహకులకు అవగాహన కార్యక్రమాన్ని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి వారు నిర్వహించగ దీనిలో పలువురు పోలీసు అధికారులు, మున్సిపల్ అధికారులు పాల్గొని ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. వినాయక విగ్రహాల ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు నిబంధనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో వినాయక ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు. వినాయక ఉత్సవాల్లో డిజెల ఏర్పాటుకు అనుమతులు లేవని, నిబంధనల ప్రకారం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, జీనోమ్‌వ్యాలీ పిఎస్ సిఐ గురువయ్య, శామీర్‌పేట సిఐ శ్రీనాథ్, డిఐ రాజు, ఎస్ఐలు దశరథ, శశివర్ధన్‌రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ కాంతారావు, తూంకుంట మున్సిపల్ డిఇ సునీత, మూడుచింతపల్లి మున్సిపల్ మేనేజర్ ఉషా, భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి మేడ్చల్ జిల్లా కన్వీనర్ గుడ్ల రామతీర్థం, కోకన్వీనర్ ఎన్.రవీందర్‌గౌడ్, మున్సిపాల్టీల కన్వీనర్లు అజయ్‌కుమార్, శ్రీనివాస్‌బిల్లా, నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, మామిండ్ల శ్రీనివాస్, శరత్, నిర్వాహకులు, యువజన సంఘాల సభ్యులు, పాల్గొన్నారు.

## మరో పాటతో మైమరిపించిన కెపి

### -మ్యూజిక్ ఛానల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్




జర్నలిస్టు కేపీ మ్యూజిక్ ఛానల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే.

**షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 22, (ప్రభాత వార్త) :**

1981లో విడుదలైన ఊరికి మొనగాడు సినిమా గుర్తుందా... అందులో ఇదిగో తెల్ల చీర... ఇదిగో మల్లెపూలు అంటూ హీరో కృష్ణ, జయప్రద చేసిన సందడి జ్ఞాపకం ఉందా... గుర్తు లేకపోతే తాజాగా విడుదలైన కేపీ పాట చూడండి... ఆనాటి అనుభూతిని పొందుతారు. జర్నలిస్టు కేపీ, మరో కళాకారురాలు ప్రశాంతితో కలిసి చేసిన ఈ పాట చూపరులను అలరిస్తుంది. శుక్రవారం పట్టణంలోని మొబైల్ అడ్డాలో కేపీ మ్యూజిక్‌ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించగా, ఈ పాటను మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా కళాకారుడిగా ప్రతిభను చాటుకున్న కేపీని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, మాజీ జడ్పీటీసీలు వెంకట్‌రాంరెడ్డి, విశాలశ్రవణ్‌రెడ్డి, నందిగామ మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, బాలరాజ్ గౌడ్, జర్నలిస్టులు రంగనాథ్, మోహన్‌రెడ్డి, సంజూ, రఘుగౌడ్, లక్కాకుల రమేష్ తదితరులు ఉన్నారు.

## మూన్ సెషన్‌లు విద్యార్థుల నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయి

### కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద గౌడ్

**మేడ్చల్, ఆగస్టు 22, ప్రభాతవార్త :** మోడల్ యునైటెడ్ నేషన్స్ (మూన్) సెషన్‌లు, ఐక్యరాజ్యసమితిని అనుకరించే విద్యా సమావేశాలలో ప్రతి విద్యార్థి పాల్గొని తమ ప్రతిభను కనబర్చాలని కుతుబుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద గౌడ్ అన్నారు. గుండ్ల పోచంపల్లి డీఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్‌లో శుక్రవారం డీఆర్ఎస్ 2025 మూన్ సెషన్‌లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థుల విమర్శనాత్మక ఆలోచన, నాయకత్వం వంటి కీలక నైపుణ్యాలను మూన్ సెషన్‌లు అభివృద్ధి చేస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ప్రపంచ దేశాలను పరిశోధించడానికి, ప్రపంచ సమస్యలను చర్చించడానికి, అంతర్జాతీయ సమస్యలకు పరిష్కారాలను చర్చించడానికి వీలు కల్పిస్తాయన్నారు. విద్యార్థులు ప్రజా ప్రసంగం, పరిశోధన, రచన మరియు దౌత్యంతో కూడిన నిర్మాణాత్మక ఎజెండాను అనుసరించాలని అన్నారు. ఈ సెషన్‌లలో విద్యార్థులు ఉత్సాహభరితమైన సంభాషణలు, అనర్గళమైన వాక్చాతుర్యం మరియు ప్రపంచ పౌరసత్వం యొక్క నీతి పట్ల అచంచలమైన నిబద్ధత ప్రదర్శించి తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు డాక్టర్ అంజనీ కుమార్ అగర్వాల్, గర్వ్ అగర్వాల్, ప్రిన్సిపాల్, ఐ. వేణుగోపాల్ మూన్ అధ్యక్షురాలు ఎస్. మేరీ తనూజ, మూన్ సెషన్‌ల సెక్రటరీ జనరల్ అద్విక్ రెడ్డి, వివిధ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సంతాపూర్‌లో కనుల పండుగగా పానకాల లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం

### దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి



**కేశంపేట ఆగస్టు 22 ప్రభాతవార్త**

కేశంపేట మండల పరిధిలోని సంతాపూర్ గ్రామ శివారులో వెలసిన శ్రీ శ్రీ శ్రీ పానకాల లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించిన గ్రామస్తులు. ఈ ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ,లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి. భక్తులందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండే విధంగా దీవించాలని ఆయన స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. కళ్యాణ మహోత్సవం అనంతరం జరిగిన అన్న వితరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాల్గొని, ఇలాంటి పవిత్ర దైవ కార్యక్రమంలో భాగమవ్వడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పరిసర గ్రామాల ప్రజలు భక్తులు స్వామివారి కళ్యాణంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి అర్చకుల ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో సంతాపూర్ మాజీ సర్పంచ్ వరలక్ష్మి ప్రభాకర్ రెడ్డి, పాపిరెడ్డిగూడెం మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, కాకునూరు మాజీ సర్పంచ్ యారం చంద్రకళ శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నాగిళ్ల వెంకటేష్, సాజీద్, నరేందర్ రెడ్డి, కొత్తపేట జగన్ రెడ్డి, యాదయ్య గౌడ్, కృష్ణ, రజినీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపితోనే అభివృద్ధి

### మండల మాజీ అధ్యక్షుడు కిరణ్ కుమార్



గోపి గడ్డ గ్రామంలో బూత్ కమిటీలను ఏర్పాటు చేస్తున్న బిజెపి నాయకులు

**షాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

బీజేపీతోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని బిజెపి షాబాద్ మండల మాజీ అధ్యక్షులు కిరణ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని గోపి గడ్డ గ్రామంలో శుక్రవారం బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ ప్రజలతో కలసి, ప్రతి ఇంటికీ చేరుకుని పార్టీ భావజాలాన్ని విస్తరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. దేశం అభివృద్ధి లక్ష్యంగా బిజెపి పని చేస్తుందని అన్నారు. పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నుండి బూత్ కమిటీలను ఏర్పాటు చేసి, రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ర్ పార్టీ నాయకులు కిసాన్ మోర్చా మాజీ అధ్యక్షుడు రవి గౌడ్, రాజుముదిరాజ్, ప్రశాంత్, మహేందర్, శ్రీకాంత్ రెడ్డి, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## కొండారెడ్డిపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు



బోనాల ఊరేగింపులో పాల్గొన్న పోతురాజులు

**కేశంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామస్తులు ఘనంగా పోచమ్మ బోనాల పండుగ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జెడ్పిటిసి పల్లె నర్సింగ్ రావు. కణం ప్రేమ్‌కుమార్‌గౌడ్‌లు అమ్మవారి ఆలయానికి చేరుకుని తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఈసందర్భంగా మాజీ జెడ్పిటిసి పల్లె నర్సింగరావు మాట్లాడుతూ గ్రామస్తులు పిల్లాపాపలతో పాడిపంటలతో చల్లగా ఉండే విధంగా దీవించమ్మా అని వేడుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు, మహిళలు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రావణ శుక్రవారం పూజలు

**-అమ్మవారికి కాసులపేరు బహూకరణ**



అమ్మవారికి కాసులపేరు, కళ్ళు అందజేస్తున్న దంపతులు దండు శ్రీనివాసులు, శ్రీలతలు

**షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
షాద్‌నగర్ పట్టణంలోని శాంతినగర్‌లో ఉన్న శ్రీకన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రావణ మాస పూజలు ముగిశాయి. ప్రతి శుక్రవారం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి మహిళలు కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణ మాసం ఆకారి శుక్రవారం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేపట్టారు. అదేవిధంగా కుంకుమార్చన కార్యక్రమాలను సహితం కొనసాగించారు. శ్రావన మాసం సందర్భంగా అమ్మవారికి సుమారు 18వేల విలువైన కాసులపేరు, కళ్ళును దండు శ్రీనివాసులు దంపతులు అమ్మవారికి బహుకరించారు. ఈ సందర్భంగా దండు శరత్‌బాబుకు శ్రీనివాసులు, శ్రీలత వారి కుటుంబ సభ్యులందరికీ పట్టణ ఆర్యవైశ్య సంఘం, అనుబంధ సంఘాల తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆర్య సంఘం అధ్యక్షుడు మలిపెద్ది శ్రీనివాసులు గుప్తా తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు గబ్బుల శ్రీలత, ప్రధాన కార్యదర్శి ఆగిరు ఉమా, కోశాధికారి శ్రీదేవి, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు మలిపెద్ది శ్రీనివాసులు గుప్తా, కార్యవర్గం, అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులను సన్మానించిన మండల ప్రత్యేక అధికారి



విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న అధికారి

**మర్పల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
మర్పల్లి మండలంలోని కల్‌ఖోడ గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులను శుక్రవారం మండల ప్రతేక అధికారి కృష్ణమోహన్, ఎంపిడిఓ జయరాంలు శాలువలతో సన్మానించారు. వారిసేవలను కొనియాడారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వపాఠశాలనుసందర్శించి అక్కడ మధ్యాహ్న భోజన సదుపాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు భోజనం వడ్డించి వారితోపాటు అధికారులు భోజనం చేశారు. ఉపాధి హామీ పథకం కింద దేవమ్మ నిర్మించుకున్న పశువులపాకను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ ఆఫీసర్ శ్రీనివాస్ ఈసీ విట్టల్ ఏపివో అంజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి చందు, టెక్నికల్ అసిస్టెంట్ పురుషోత్తం, పీల్డ్ అసిస్టెంట్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫార్మాసిటీ వినాయక మండపాల అవగాహన కార్యక్రమం

**యాచారం, ఆగస్టు 22, ప్రభాత వార్త:**
హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీసు స్టేషన్ పరిధిలోని వినాయక మండపాల నిర్వహకులు సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం సమావేశం ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీం పట్నం డివిజన్ ఏసీపి కె.పి.వి రాజు హాజరై మండప నిర్వహకులతో మాట్లాడుతూ. ముందుగా ఏర్పాటుచేసిన వినాయక ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేసిన ప్రదేశం, నిమజ్జనం తేదీ తదుపరి పూర్తి సమాచారం తెలంగాణ పోలీస్ శాఖ నిర్వహిస్తున్న వెబ్ సైట్ నందు నమోదు చేసుకొని స్థానిక పోలీసు స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, వర్షాలు పడుతున్నాయి కావున, మండపాలకు ఏర్పాటు చేసిన విద్యుత్ విషయంలో జాగ్రతలు తీసుకోవాలని, మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని ఎలాంటి దొంగతనలు జరగకుండా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. నిర్వాహకులు మండపలవద్ద ఎప్పుడు కనీసం ఇద్దరు వ్యక్తులైన ఉండేటట్లు వాలెంటీర్లను నియమించుకోవలెనని విద్యార్థులకు ప్రజలకు ఇబ్బంది కలుగకుండా తక్కువ శబ్దం వచ్చే స్పీకర్లు వాడవలెను, అగ్ని ప్రమాదం జరిగితే ముందస్తుగా బకెట్లలో నీరు ఉంచుకోవలెను అని సూచించారు. మధ్యం తాగి అసభ్యకర నృత్యాలు, అన్యమతస్థులను కించపరిచే ప్రసంగాలు చేయకూడదు అని సూచించారు. ఇట్టి సమావేశంలో హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటి ఇన్స్పెక్టర్ బి సత్యనారాయణ, ఎస్ఐలు జి సైదులు, కె వంశీ, సిబ్బంది, మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో యూరియా బస్తాలు

**-మండల వ్యవసాయాధికారి నిషాంత్‌కుమార్**

**షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
ఫరూఖ్‌నగర్ మండలంలోని రైతులు యూరియా బస్తాల కోసం ఆందోళన చెందవలసిన అవసరం లేదని, రైతులందరికీ అందుబాటులో ఉన్నాయని ఫరూఖ్‌నగర్ మండల వ్యవసాయాధికారి నిషాత్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం స్థానికమీడియాతో మాట్లాడుతూ.. మండలానికి 20 మెట్రిక్ టన్నుల యూరియా బస్తాలు వచ్చాయని, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో యూరియాను రైతులకు పంపిణీ చేయనున్నామని ఆయన తెలిపారు. ఫరూఖ్‌నగర్ మండలానికి ప్రతి రోజూరు 500 బస్తాల యూరియా వస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఆయా సెంటర్లలో యూరియా బస్తాలను పొందవచ్చని ఆయన రైతులకు సూచించారు.

# మాల్ వ్యాపార కేంద్రంలో కూలీల అడ్డా ఏర్పాటు చేయాలి

**-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి.అంజయ్య**



మాల్ కేంద్రంలో కార్మికులతో వ్యకాస నాయకులు అంజయ్య

**యాచారం, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
మాల్ వ్యాపార కేంద్రంగా నిర్వహణలో ఉన్న కేంద్రంలో లేబర్ అడ్డాను ఏర్పాటు చేయాలి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పెరు మాండ్ల అంజయ్య అన్నారు. శుక్రవారం యాచారం మండల పరిధిలో మాల్ కేంద్రంలోని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మాల్ వ్యాపార కేంద్రంలో కూలీల అడ్డా, కూలీల పరిస్థితి పై సర్వే నిర్వహించారు. మాల్ సెంటర్ రెండు జిల్లాలు కలుపుకొని పెద్ద వ్యాపార కేంద్రంగా వుందని, ఇతర రాష్ట్రాలు ఛతిస్ గడ్ ఒరిస్సా బీహార్ మధ్య ప్రదేశ్ రాష్టాల నుండి వలస వచ్చి కూలీ పనిచేస్తున్నారని పేర్కొన్నారు. రోజువారీ కూలీలు సుమారుగా 200 నుండి 300 వరకు బిల్డింగ్ సెంట్రింగ్ పెయింటర్స్ తదితరులు అడ్డాలమిదికి రాకుండా గుత్తేదార్లు ఇండ్లకాడి నుండి పనికి వెళుతుంటారని, అందు వలన శ్రమ దోపిడీ జరుగుతుందని ఇంత పెద్ద వ్యాపార కేంద్రంలో కూలీల అడ్డాలు లేకపోవడం గమనార్హం వెంటనే కూలీల అడ్డాను ఏర్పాటు చేయాలి. ఇతర రాష్ట్రాల నుండి పొట్ట చేత పట్టుకొని బ్రతుకు జీవుడ అనివాస్తే ఇక్కడ వున్నా కొంత మంది గుత్తేదార్లు కూలీలను ఆర్థిక వనరుగా ఉపయోగించు కుంటున్నారని ఆరోపించారు. మీకు పని కల్పిస్తామని వారిని వారి గుప్పెట్లో పెట్టుకొని పనికి పంపించి మేస్త్రిలు ఇచ్చిన కూలీ ఇవ్వకుండా వారి రెక్కల కష్టం నుండి కొంత దోచుకొని తక్కువ కూలీ ఇస్తున్నారని మా దృష్టికి వచ్చింది. ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వారు తక్కువ కూలీకి చేస్తున్నారని లోకల్ కూలీ లకు పని చెప్పడం లేదు. పని చెప్పినా తక్కువ కూలీ ఇస్తున్న పరిస్థితి వుందని మా దృష్టికి వచ్చింది. ఈ పరిస్థితుల వలన లోకల్ కూలీలకు పని దొరకడం లేదని తెలిసింది. కాబట్టి ఇట్లాంటి గటనాలపై కూలీల అడ్డాలపై లేబర్ కమిషనర్ పర్యటించి శ్రమదోపిడీ అరికట్టాలి. కూలీల అడ్డాలు ఏర్పాటు చేసి కనీస సౌకర్యాలు కల్పించాలి అని పెరు మాండ్ల అంజయ్య అన్నారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు జి.యాదయ్య శ్రీశైలం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పనుల జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే



పశువుల పాకను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

**నవాబుపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
ప్రభుత్వం శుక్రవారం ప్రారంభించిన పనుల జాతరలో భాగంగా చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య మండలంలో నిర్వహించిన పనుల జాతరలో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతాపూర్, మండల కేంద్రం నవాబుపేట గ్రామాల్లో ఉపాధి హామి ద్వార నిర్మించిన పశువు పాకలను ఆయన లాంచనంగా ప్రారంభించారు. అదేవిధంగా గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులను ఆయన శాలువాలతో ఘనంగా సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. ఇదిలా ఉండగా పనుల జాతర ప్రత్యోకాధికారి పిఆర్ డిప్యూటి కమిషనర్ సుధాకర్ కూడ ఎల్లకొండ, వట్టిమీనపల్లి, నవాబుపేట గ్రామాల్లో పనుల జాతరలో పాల్గొన్నారు. అంగన్‌వాడి కేంద్రానికి సంబంధించిన మూత్రశాలను, పశువుల పాకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బుచ్చయ్య, ఎంపిడివో అనురాధ, పిఏసిఎస్, ఏఎంసి చైర్మన్లు రాంరెడ్డి, గీతాసింగ్, ఉపాధ్యక్షుడు బల్వంత్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బోజిరెడ్డి, ఎంపివో వి.య్‌కుమార్, పశువైద్యాధికారి శ్రీప్రియ, ఏపివో లక్ష్మీదేవి, నాయకులు కందాడ నాగిరెడ్డి, ప్రభాకర్, టిఏలు, ఈసి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలి

**-కేశంపేట సిఐ నరహరి**



**కేశంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
వినాయకచవితి సందర్భంగా కేశంపేట మండల పరిధిలోని గ్రామాలలో వినాయక మండపాలను ఏర్పాటుచేసి వినాయకులను ప్రతిష్ఠాపనచేసే యువకులు, గ్రామపెద్దలు, తీసుకోవాల్సిన జాగ్రతలపై శుక్రవారం బిఎస్‌వై గార్డెన్లో నిర్వాహకులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేసిన సిఐ నరహరి ఈ సందర్భంగా మాట్లాడుతూ కమిటీ నిర్వాహకులు సమన్వయంతో శాంతియుత వాతావరణంలో నవరాత్రులను నిర్వహించాలన్నారు. ముందస్తు జాగ్రత్త చర్యలుగా సీసీటీవీల సంస్థాపన, రోడ్ల మీద ఎక్కడ కూడా దిగ్బంధం చేయవద్దని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. వర్షాకాలంలో విద్యుత్ వాడకంలో జాగ్రత్తలు ఫైర్ సేఫ్టీ కోసం తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గతంలో ఏమైనా పొరపాట్లు జరిగి ఉంటే వాటిని మళ్లీ జరగకుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని తెలిపారు. మండల పరిధిలో దాదాపుగా 110 మంది గణపతి మండపాలను నిర్వహిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా నవరాత్రులను శాంతియుత వాతావరణంలో ముగించే విధంగా పోలీస్ వారికి సహకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆజం అలీ, ఎంపీడీవో కిష్టయ్య, ఎస్ఐ రాజ్ కుమార్, విద్యుత్ ఏఈ ఈశ్వర్, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## దొంగ టీచర్‌ను సస్పెండ్ చేయాలి

**-కాంగ్రెస్ నాయకుల డిమాండ్**



ఎంపిడివో వెంకన్నగౌడ్‌తో పాఠశాల ను పర్యవేక్షించిన కాంగ్రెస్ నాయకులు

**బొంరాస్‌పేట్, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
ఉన్నతాదికారుల పర్యవేక్షణ కొరవడి సీఎం సొంత ఇలాకాలో ప్రభుత్వ ఉద్యోగులు తమ ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తున్నారు. అందుకు ప్రత్యక్ష నిదర్శనం గాజుల కుంట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మొచ్చ వెంకటేష్ నిర్వహకం. విద్యార్థుల భవిష్యత్ ను అంధకారం చేసేలా విద్యాహక్కు చట్టంను ఉల్లంఘించి బినామీ టీచర్‌ను నియమించి పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన చేయిస్తూ తన ఇష్టారాజ్యంగా సదరు ఉపాధ్యాయుడు విధులు నిర్వహిస్తున్నాడు. ఇది పర్యవేక్షణాధికారులకి తెలియకపోవడం గమనార్హం. ఇట్టి విషయం ఎంపిడిఓ వెంకన్నగౌడ్‌తో కల్సి కాంగ్రెస్ ముఖ్యనాయకులు శుక్రవారం పాఠశాలను పర్యవేక్షించగా బినామీ భాగోతం వెలుగు చూసింది. రాష్ట్ర ముఖ్య మంత్రిగా ఉన్న తమ నాయకుడికి మచ్చ తెచ్చేలా విధి నిర్వహణలో ఇష్టారాజ్యంగా సదరు ఉపాధ్యాయుడు వ్యవహరిస్తున్న తీరుపై కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ విషయమై పాఠశాల విద్యార్థులు, బినామీ టీచర్‌ను కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఎంపీడీవో సమక్షం లో అడుగగా సదరు ఉపాధ్యాయుడి బాగోతం బయట పడింది. దీంతో సదరు ఉపాధ్యాయుడు మొచ్చ వెంకటేష్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతూ కడా ప్రత్యేకాధికారి జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయ నున్నట్లు కాంగ్రెస్ ముఖ్య నాయకులు తెలిపారు. ఇందులో జాతీయ ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గండీడ్ నర్సింలు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థచైర్మన్ రాజేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రా రెడ్డి, మెట్లకుంట పీఏసిఎస్ చైర్మన్ జయకృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములుగౌడ్, మార్కెట్ కమిటీ సభ్యుడు బలిజ మల్లేష్ తదితరులు ఉన్నారు.

**ఈవిషయమై ఎంపిడివో వెంకన్నగౌడ్‌ను వివరణ అడుగగా...**
పాఠశాల నుండే పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మొచ్చ వెంకటేశ్‌కు ఫోన్ చేయగా ఎంఆర్సీలో సమావేశమున్నందున వెళ్లినట్టు చెప్పాడని ఎంపీడీవో తెలిపాడు. ఈ విషయమై ఎంఈఓ హరిలాల్‌ను వివరణ అడుగగా ఎంఆర్‌సీ లో ఎలాంటి సమావేశం లేదని బినామీ టీచర్ విషయం తన దృష్టికి రాలేదని విచారణ చేసి తప్పకుండా చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపాడు.

## సైబర్ మోసంలో బాధితునికి డబ్బులు అప్పగింత

**-హర్షం వ్యక్తంచేసిన బాధితుడు కృష్ణారెడ్డి**

**కేశంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
కేశంపేట మండల పరిధిలోని బోదునంపల్లి గ్రామానికి చెందిన కోసిరెడ్డి కృష్ణారెడ్డి 74 అనే వ్యక్తి సైబర్ మోసానికి గురై డబ్బులు పోగొట్టుకున్నాడు. 2025 జనవరి 23వ తేదీ ఉదయం హైదరాబాద్ అరంగర్ నుండి నిడుదవెళ్ళి వెళ్తున్న బస్సులో ప్రయాణం చేస్తుండగా, అతని ఫోన్ కింద పడిపోయింది. ఆ తరువాత గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్‌పే ద్వారా ఆయన బ్యాంకు ఖాతా నుండి రూ.1,45,000 వేల రూపాయలను మోసం చేశారు. ఈ విషయమై కృష్ణారెడ్డి కేశంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అలాగే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌లో కూడా సమాచారమిచ్చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, కోర్టు ఆదేశాల మేరకు బ్యాంకు ద్వారా బాధితుని ఖాతాలోకి రూ.87,000తిరిగి జమ చేయించారు. తన డబ్బులో కొంత మొత్తం తిరిగి రావడంతో కృష్ణారెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేశంపేట సీఐ నరహరి, ఎస్సై రాజకుమార్ మాట్లాడుతూ. సైబర్ నేరం జరిగిన వెంటనే దగ్గరలోని పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయాలన్నారు. అలాగే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయడం ద్వారా కాపాడుకోవచ్చని ప్రజలకు సూచించారు. గ్రామస్తులు పోలీసు అధికారులను అభినందిస్తున్నారు.

# అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన పార్టీ కాంగ్రెస్



సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి

**ధారూర్, ఆగస్టు 22, ప్రభాతవార్త;**
అబద్దపు ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ అని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు వికారాబాద్ బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఆదేశానుసారం మండలబీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ధారూర్ మండలంలోని కుక్కింద, అవుసుపల్లి, గడ్డమీది గంగారం, కొండాపూర్ కలాన్, నర్సాపూర్, గ్రామాలల్లో బీఆర్ఎస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. గత 20, నెలల క్రితం అబద్దపు హామీలతో వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీ కార్డు ఏమి అయిందన్నారు. రైతులందరికి రెండు లక్షల రుణమాఫీ చెప్పి ఇవ్వలేదన్నారు. రైతులకు రైతు భరోసా కింద రూ, 15, వేలు రైతులకు మోసం చేశారన్నారు. అదే విధంగా కౌలు రైతులను అదుకుంటామని మాట ఇచ్చి మోసం చేశారన్నారు. భూమి లేని వారికి సంవత్సరానికి రూ,12 వేలు ఇస్తామని మాట ఇచ్చి మోసం చేశారన్నారు. వృద్ధులకు, రూ.4 వేలు పింఛను అదేవిధంగా ప్రతి మహిళలకు రూ. 2500, ఇస్తామని నిరుద్యోగులకు రూ,4 వేలు ఇస్తామని ప్రతి ఒక్కరిని మోసం చేశారన్నారు. సంవత్సరంలో 2, లక్షల ఉద్యోగలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశారన్నారు. డిగ్రీ చదివిన వారికి స్కూటీలు ఇస్తామని ఇవ్వకుండా ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయన్నారు. డీఎస్సీ ద్వారా 25, వేలు వేస్తామని 11,వేలు వేసి తప్పించుకున్నారన్నారు. హైడ్రా అని హైడ్రామ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజల అలోచన విధానాన్ని పక్కదోవ పట్టిస్తూ హైదరాబాద్ నుంచి ఢిలీకి, ఢిలీ నుంచి హైదరాబాద్‌కు 50 సార్లు తిరుగుతూ సమయాన్ని గడుపుతూ కాలయాపన చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజలను మైమరచిన రేవంత్‌రెడ్డి సర్కార్ అని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటుతామని వారు పేర్కొన్నారు.

ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాములు, రైతు అధ్యక్షులు సీత, లక్ష్మయ్య, సీనియర్ నాయకులు అంజయ్య, భీమ్సేన్, యాత్రగౌడ్, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, కార్తిక్ చారీ, నర్సిములు, బాలప్ప, రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

## సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-డాక్టర్ అమూల్య ప్రియదర్శిని**

**దౌల్తాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల విషయంలో దౌల్తాబాద్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారిని డాక్టర్ అమూల్య ప్రియదర్శిని అన్నారు. వర్షాకాలం కావడంతో ఎప్పటికప్పుడు ఆయా గ్రామాల్లో ఆశ కార్యకర్తలతో కలిసి ఎఎన్ఎంలు డ్రై డే చేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఈ సందర్భంగా సిబ్బందిని ఆదేశించారు.

## నూతన గ్రామ పంచాయితీ భవనానికి భూమిపూజ



భూమి పూజ చేస్తున్న అధికారులు, నాయకులు

**దౌల్తాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
దౌల్తాబాద్ మండలంలోని యాంకి గ్రామంలో శుక్రవారంరోజు నూతన గ్రామ పంచాయతీ భవనానికి అధికారులు, నాయకులు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ కడ అధికారి వెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్‌రావు, పంచాయతీ కార్యదర్శి అశోక్‌కుమార్, యాంకి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజి ప్రజా ప్రతినిధులు పలు శాఖ ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేద్దాం

**-బిసిసేన నియోజకవర్గ యువజన అధ్యక్షుడు పాలాది శ్రీనివాస్.**

**షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 22, (ప్రభాతవార్త):**
మన హక్కులను, మన రిజర్వేషన్లను సాధించుకునే లక్ష్యంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య చేపట్టబోతున్న సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేద్దామని షాద్‌నగర్ బీసీ సేన నియోజకవర్గం యువజన అధ్యక్షుడు పాలాది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఈనెల 25న హైదరాబాద్‌లోని ధర్నాచౌక్ ఇందిరాపార్క్ వద్ద చేపట్టే సత్యాగ్రహ దీక్షకు ప్రతి బీసీ బిడ్డ తరలిరావాలని ఆయన కోరారు. బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ ఆధ్వర్యంలో నియోజకవర్గం నుంచి బీసీ సేన సభ్యులందరం కలిసి అధిక సంఖ్యలో కార్యక్రమానికి తరలివెళ్లి దీక్షను విజయవంతం చేద్దామని అన్నారు. రాజ్యాధికారం సాధన కోసం ప్రతి ఒక్కరు కదలిరావాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ పొందే విధంగా మనమందరం కలిసి పోరాడుదామని అన్నారు. మన ఐక్యత, హక్కుల కోసం పిలిస్తే కాదు తెలిసస్తే రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం శాంతియుతంగా జరిగేలా చూడాలి

**-ఆర్డీఓ వెంకట ఉపేందర్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకట ఉపేందర్‌రెడ్డి

**మేడ్చల్, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
మేడ్చల్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం శాంతియుతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో మునిసిపల్, రెవెన్యూ, విద్యుత్, పోలీస్, ట్రాఫిక్, ఫైర్, ఫిషరీస్, ఆర్ అండ్ బి శాఖల అధికారులతో వినాయక ఉత్సవాలపై సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన వివిధ శాఖల అధికారులతో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉత్సవాలు, నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశం అనంతరం అధికారులు నిమజ్జనం జరిగే మేడ్చల్ పెద్ద చెరువును సందర్శించారు. నిమజ్జనం సమయంలో భక్తులకు అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలను పరిశీలించారు. ఈ మేరకు నిమజ్జన ఏర్పాట్లు ఇప్పటికే మొదలయ్యాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భూపాల్, మునిసిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్‌రెడ్డి, మేడ్చల్ సీఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనాన్ని వెనక నుండి ఢీకొట్టిన క్రేన్ 23 ఏళ్ళ యువకుడు దుర్మరణం

**మొయినాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన క్రెన్ 23ఏళ్ళ యువకుడు దుర్మరణం చెందిన సంఘటన మొయినాబాద్ పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తేది 22,08,2025 నాడు మండలంలోని కేత్తిరెడ్డిపల్లి గ్రామ నివాసి కమ్మరి శేఖర్ తండ్రి బ్రహ్మాయ్య, తన తమ్ముడు యాక్సిడెంట్‌లో మరణించి నందున ఫిర్యాదుచేశాడు. ఫిర్యాదుదారుడు తెలిపిన వివరాల ప్రకారం వారి తల్లి మరణించినందున తేది 21,08,2025 దినవారం కార్యాక్రమం నిర్వహించుకోని తరువాత వారు నిద్రచేయడానికి సంగెం ఆలయం లంగర్‌హౌస్ వెల్లాలనుకున్నారు, ఆదే రోజు రాత్రి సుమారు, సమయం 22:30 గంటల సమయంలో ఫిర్యాదుదారు అన్నయ కమ్మరి వెంకటేష్‌చారి, తండ్రి కీర్తి బ్రహ్మాయ్య, (50) వృత్తి కార్పెంటర్ తన కుమారుడు కమ్మరి విశాల్‌చారి, (23) తమ బైక్ నెం ఎపి.10, ఎపి 1486 పై సంగెం వైపు వెళ్తుండగా మొయినాబాద్‌లోని తాజ్‌హోటల్ దర్గరికి రాగానే అదే దిశలో వెళ్తున్న ఒక క్రెన్ వాహనం నెం,టిఎస్07, ఎఫ్‌జెడ్1250 అతివేగంగా, నిర్లక్ష్యంగా వచ్చి వారి బైక్‌ను వెనకనుండి టక్కర్ ఇవ్వగా వెనుక కూర్చోని ఉన్న వెకటేష్‌చారి, కిందపడిపోయి తలకు బలమైన గాయాలు అయ్యాయి, విశాల్‌కు మాత్రం స్వల్ప గాయాలు అయ్యాయి, వెంటనే వెంకటేష్‌ను భాస్కర్ ఆసుపత్రికి తరలించారు, ఆనంతరం మెరుగైన వైద్యం కోసం నగరంలోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు, అక్కడ రాత్రి సుమారు, 23:55 గంటల సమయంలో డ్యూటి డాక్టర్ ఆయనను పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు.

## ప్రణాళికాబద్ధంగా విద్యను అభ్యసించాలి

**పూడూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా విద్యను అభ్యసించాలని మండల విద్యాధికారి సాయిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పూడూరు మండల కేంద్రంలోని కెజిబివి, ప్రాథమిక పాఠశాలలను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి నాణ్యతగల్ల భోజనాన్ని అందజేయాలని సూచించారు. పరిశుభ్రతను పాటించేవిధంగా చర్యలు తీసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో ఆయాపాఠశాలల ప్రిన్సిపల్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.